నవతెలంగాణ

నల్లగొండ

1

శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com

చట్టంపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా ?

నవతెలంగాణ-నల్గొండటౌన్

చెట్లు, నీళ్ళ, భూమి పరిరక్షణ కోసం ఏర్పాటు చేసినటువంటి చట్టమే వోల్టా చట్టం.. భూమిలో నుండి నీటిని త్రవ్వి తీయాలంటే బోరుబావికి మరొక బోరు బావికి మధ్య కనీసం 100 మీటర్ల ఉండాలనేదే వాల్టా చట్టం ప్రధాన ఉద్దేశం.. దీన్ని స్థానికంగా అమలు చేయాల్సిన బాధ్యత మండల రెవెన్యూ అధికారుల పైన ఆధారపడి ఉంటుంది. అయితే నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామంలో శుక్రవారం ఇద్దరు రైతుల మధ్య చోటు చేసుకున్న సంఘటన స్థానిక ఐదుగురు యువకులపై కేసుకు దారితీసింది. స్థానిక ఒక రైతు జిల్లా స్థాయి పరంగా అన్ని రకాల అనుమతులు తెచ్చుకున్నప్పటికీ.. మరొక రైతు ఉద్దేశపూర్వకంగా వాల్టాచట్టం నిబంధనలను అతిక్రమించి బోరు వేస్తున్న సందర్భంలో సదరు రైతు అడ్డుకున్నాడు. దీనికి సంబంధించి కొంతమంది గ్రామ యువకులు వాల్టా చట్టం ప్రకారం అది విరుద్ధమని ప్రశ్నించడంతో అధికార పార్టీకి చెందిన రైతు స్థానిక యువకులపై రాజకీయ నాయకులప్రోద్బలంతో తమ అర్థ అంగ బలంతో ఆ యువకులపై కేసు పెట్టడంతో ఇదెక్కడి న్యాయం అంటూ గ్రామస్తులు వాపోతున్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం


నవతెలంగాణ-చిట్యాలటౌన్



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన ఘటన శుక్రవారం చిట్యాల మండలం బోయ గుబ్బ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొల్లం లింగయ్య అనే రైతు వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో తన గుడిసెలో భార్యా పిల్లలతో ఉంటున్నాడు. వ్యవసాయ పనుల కోసం బావి వద్దకు వెళ్లగా ఆయన ఉంటున్న గుడిసె షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకుని గుడిసె పూర్తిగా దగ్ధమయిపోయింది. దీంతో లింగయ్యకు ఆస్తి నష్టం జరిగింది. లింగయ్య గుడిసె పక్కన ఖాళీ స్థలంలో ఇంటిని నిర్మించుకునేందుకు దాచుకున్న రూ. 5 లక్షల 25 వేల నగదు, నాలుగున్నర తులాల బంగారం, భూమికి సంబంధించిన పత్రాలు పాస్ బుక్‌తో సహా పూర్తిగా దగ్ధమైనాయి. గుడిసె దగ్ధమవడంతో గూడును కోల్పోయినందున ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేయాలని బాధితుడు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఆ కుటుంబం నుంచి.. మరొకరు !

- పార్లమెంట్ సీటు కోసం పాట్లు..!
- రంగంలోకి కోమటిరెడ్డి బ్రదర్స్...!!



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటి ఆ జిల్లా రాజకీయాల్లోకి సీనియర్ నేత కుటుంబం నుంచి మరోకరు పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. జిల్లా రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్న రాజకీయ ఉద్దండ కుటుంబం నుంచి పార్లమెంటు బరిలో నిలవనున్నారా..? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇదే నిజమనిపిస్తుంది. లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా ఆ బడా నేత పావులు కదుపుతున్నారట. జిల్లా రాజకీయాల్లో ఆదిపత్యం కోసమే కుటుంబాన్ని బరిలో దించుతున్నట్లు సమాచారం. ఇంతకీ ఆ జిల్లా ఏది..? ఆ బడా నేత ఎవరు..? ఓ లుక్కేద్దాం..! లోక్ సభ ఎన్నికలకు త్వరలో నగారా మోగనుంది. దీంతో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వారసుల రాజకీయ అరంగ్రేటానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతలు తమ వారసులు, కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి దించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయనకు రాజకీయ దిగ్గజంగా పేరుంది. ఇప్పటికే ఆ కుటుంబం నుంచి ఇద్దరు చట్ట సభల్లో ఉన్నారు. ఒకరు ఏకంగా రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

కుటుంబం మరొకరిని రాజకీయాల్లోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారట. పార్టీ పెద్దల ఆశీర్వాదంతో రాజకీయ అరంగ్రేటానికి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.రాష్ట్ర రాజకీయాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్‌ను పరిచయం చేయాల్సిన పనిలేదు. వారే ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.

కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ ఇమేజ్..

నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌కు ఆయువుపట్టు లాంటిది. దశాబ్దాలుగా మంత్రులుగా, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ దిగ్గజాలుగా పేరుంది.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 స్థానాలకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపులో కోమటిరెడ్డి బ్రదర్స్ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మంత్రిగా, ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో హేమ హేమీలైన.. మాజీ టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉద్దండ నేతలు ఉన్నా.. కోమటిరెడ్డి బ్రదర్స్‌ది రూటే సెపరేటు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ అనుచరులను గెలిపించుకుని జిల్లా రాజకీయాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ పట్టు సాధించారు. తాజాగా కోమటిరెడ్డి కుటుంబం నుంచి మరొకరు పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారట.ఈ నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ సీటు కోసం 'కోమటిరెడ్డి' కుటుంబం రంగంలోకి దిగింది. కోమటిరెడ్డి బ్రదర్స్.. పెద్దన్న కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి తనయుడు సూర్య పవన్ రెడ్డి భువనగిరి ఎంపీగా పోటీ చేస్తారనే చర్చ జోరందుకుంది. అందులో భాగంగా నూతన సంవత్సరం పురస్కరించుకుని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి కోమటిరెడ్డి మోహన్ రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలువడం చర్చనీయాంశంగా మారింది. భువనగిరి ఎంపీగా పోటీ చేసేందుకు తనయుడు సూర్య పవన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారట.ఇప్పటికే భువనగిరి నుంచి 2009లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, 2019లో కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు ఎంపీలుగా విజయం సాధించారు. ఈ పార్లమెంటు నియోజక వర్గంలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు గట్టిపట్టు ఉంది. నియోజకవర్గంలో కోమటిరెడ్డి కుటుంబానికి బలమైన క్యాడర్ తోపాటు బలమైన బంధు వర్గం ఉంది. 20 ఏళ్లుగా డాక్టర్ గా సేవలు అందిస్తున్న సూర్య పవన్ రెడ్డికి మంచి పేరుంది. కోమటిరెడ్డి మోహన్ రెడ్డి గోపాలాయిపల్లి ఆలయ చైర్మన్ గా పలు సామాజిక సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో జనగామ మినహా నకిరేకల్, మునుగోడు, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం నియోజక వర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం.. భువనగిరి నుంచి కోమటిరెడ్డి సూర్య పవన్ రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. చూడాలి మరీ అధిష్టానం వద్ద కోమటిరెడ్డి బ్రదర్స్ మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో పంతం నెగ్గించుకుంటారో లేదో వేచి చూడాలి.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దవూర

నవతెలంగాణ 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఆవిష్కరించారు. పత్రికలు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని, అందులో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు. ఏ పార్టీకి కొమ్ము కాయకుండా, ప్రజల కష్టాలను తెలుసుకుంటూ అధికారుల, పాలకులకు వారధిగా పనిచేసి ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ స్థానిక విలేకరి మూల శేఖర్ రెడ్డి,జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, సర్పంచ్, ఎంపీడిఓ విజయకుమారి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా యువ నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి, పెద్దిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ప్రసాద్, ఉంగరాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు పబ్బుగిరి, మండలయూత్ అధ్యక్షులు కిలారీ మురళీ కృష్ణ యాదవ్, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చామల సువర్ణ,కార్యదర్శి ధాకు నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటయ్య, వూరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు వెంకటేశం మృతి

- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కందాల ప్రమీళ, బొజ్జ చిన వెంకులు



నవతెలంగాణ-నకిరేకల్

మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నర్ర రాఘవరెడ్డి సహచరుడు స్వాతంత్ర సమరయోధుడు మిర్యాల వెంకటేశం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశం మండలంలోని తాటికల్ గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. నకిరేకల్ ఎంపీటీసీగా పనిచేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వెంకటేశం మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీళ, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాష్ రావు, యానాల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు ఒంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, సాకుంట్ల నరసింహ ,కొప్పుల అంజయ్యగౌడ్, గింజల లక్ష్మి, గందమల్ల బాలస్వామి ఉన్నారు.

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే..

మిర్యాల వెంకటేశం మృతికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం వారివురు వేరువేరుగా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు గాను ప్రతి పేదవాని దగ్గర నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని వాటర్ ట్యాంక్ తండాలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేము పాలకులం కాదు సేవకులమని భావన ప్రజల్లో కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందినప్పుడే మా ఆశయం నెరవేరుతుందన్నారు. అందులో భాగంగానే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నందున ఎవరూ కూడా ఎక్కడా కొనాల్సిన పనిలేదన్నారు. ఎవరైనా దరఖాస్తు ఫారాలు అమ్మినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్‌కార్డు లేని వారు సైతం పథకాలకు తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, జెడ్పీటీసీ, ఇతర ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్‌రూమ్‌లు పంపిణీ చేయాలి

- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి, ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి ఆదుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు కోరారు. నకిరేకల్‌లోని ఎమ్మెల్యే వీరేశం నివాసానికి శుక్రవారం సీపీఐ(ఎం) మండల బృందంతో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి, పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. చిట్యాల మండలంలోని చిట్యాల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూంలు నిర్మాణం పూర్తి చేయటంతో పాటు ఉరుమడ్ల, చిన్న కాపర్తి, నేరడ, తాళ్ళవెళ్ళంల గ్రామాల్లోని పేదల ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాల్వల పనులు పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, మండలం లోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అరూరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమార స్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యం

- ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

ఆరు గ్యారెంటీల అమలు ధ్యేయమే కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామపాలనా కార్యక్రమాన్ని ప్రారంభిచి మాట్లాడారు. ప్రజాపాలన విజయవంతంగా అమలు చేసందుకు ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగులు వారధులుగా పనిచేయాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ చెన్ను అనురాద సుందర్ రెడ్డి, సర్పంచ్, ఎంపీడిఓ విజయకుమారి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా యువ నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి, పెద్దిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ప్రసాద్, ఉంగరాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు పబ్బుగిరి, మండలయూత్ అధ్యక్షులు కిలారీ మురళీ కృష్ణ యాదవ్, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చామల సువర్ణ, కార్యదర్శి ధాకు నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటయ్య, వూరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దాడులు అమానుషం

మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులకు పాల్పడడం అమానుషమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ధన్‌రాజు కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో గాయపడి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దన్‌రాజును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేసిన వారిని టార్గెట్ చేసి కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దాడులను ఆదిలోనే అరికట్టండి ఆయన కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దు అండగాఉంటా అన్నారు. ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేరే వరకు కాంగ్రెస్ పై ఒత్తిడి ఉంటుందన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



నవతెలంగాణ-చింతపల్లి

తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన చింతపల్లి మండల పరిధిలోని సాకాలిశేరిపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీస్‌లు, ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన జినుకుంట్ల వెంకటయ్య గౌడ్(42) గురువారం రాత్రి కళ్ళు గీయడానికి తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తుపై నుండి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపారు.

ఉచిత నైపుణ్య శిక్షణ

నవతెలంగాణ-చండూరు



నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ (ఎన్ఏసీ) ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కొనసాగుతుంది. ఆ సంస్థ సెంట్రల్ ఇన్చార్జి ఎస్డి అఫ్రోజ్ డిసెంబర్ 30న ఉచిత నైపుణ్య శిక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు అర్హత కలిగిన వ్యక్తులు ఈ శిక్షణకు అర్హులు అని తెలిపారు. ఈ శిక్షణకు 18 నుండి 45 సంవత్సరంలోపు కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో అభ్యర్థులకు ప్రభుత్వం జారీ చేయబడిన 15 రోజుల శిక్షణ సమయంలో భోజన సదుపాయం, హెల్మెట్, స్టేషనరీ ఐటమ్స్, హ్యాండ్ బ్యాగ్ ఉచితంగా ఇవ్వనట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ 15 రోజులు విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు రూ.4,500తో పాటు సర్టిఫికెట్లు ఇవ్వన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల లేబర్‌కార్డు భవననిర్మాణ కార్మికులు సెల్ నెంబర్. 9059464647 సంప్రదించాలని కోరారు. ఆయన వెంట టి. రాములు, శివాజీ భవనిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చేనగాని శేఖర్, శిక్షణ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

- పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీని విస్తరించాలి



నవతెలంగాణ-నల్గొండటౌన్

కమ్యూనిస్టులకు ఓట్లు సీట్లు ముఖ్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే ఎజండగా ముందుకు వెళ్లాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం పిలుపునిచ్చారు. గురువారం రాత్రి నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగుడెంలో సిపిఎం 11వ వార్డు శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ తెలంగాణలో నియంత పాలన అంతరించి ప్రజా పాలన ప్రారంభం కావడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు అమలు చేయడానికి తీసుకుంటున్న దరఖాస్తులు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే అర్హులందరికీ అమలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి పొందుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు డ్రా ద్వారా ఎంపిక చేసి అర్హులను గుర్తించారని వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు స్వాధీనపరచాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలలో అంతర్గత సిసి రోడ్లు నిర్మాణం చేసి డ్రైనేజీ నిర్మించకపోవడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. వార్డు విస్తీర్ణానికి అనుగుణంగా మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, 11వ వార్డు శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య,శాఖ సభ్యులు దండెంపల్లి మారయ్య, యాదయ్య ,పల్లె నగేష్, కృష్ణ, చంద్రబాబు, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌లో ఆంధ్రప్రదేశ్ ఉన్నా ఉచితంగా ప్రయాణించవచ్చు

- ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో బాలికల, మహిళలు, ట్రాన్స్ జెండర్‌లు ఉచిత ప్రయాణం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముద్రణ చేసిన తెలంగాణ ప్రాంత చిరునామా కలిగిన ఆధార్ కార్డ్ కూడా చూపించి ప్రయాణం చేయవచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డ్‌తో పాటు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు నివాస అడ్రస్‌తో జారీ చేసిన గుర్తింపు కార్డ్‌లు దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ సంక్షేమ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డులను చూపించి ఏదైనా ఒరిజినల్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) బస్సులలో మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని వయసుల బాలికలు, మహిళలు,ట్రాన్స్ జెండర్స్ కు ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ జీ.వో. ఎంఎస్. నెంబర్ 47ను జారీ చేసిందని ఆయన తెలిపారు. అట్టి ఉత్తర్వుల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా ఆర్డినరీ (పల్లె వెలుగు, మినీ పల్లె వెలుగు), డిస్ట్రిక్ట్ ఎక్స్ప్రెస్, బస్సులలో తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తూ విధిగా గుర్తింపు కార్డులైన ఆధార్, ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ జారీ చేసిన ఐడి కార్డు, డిజేబుల్, సీనియర్ సిటిజన్స్ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డ్‌లు ఒరిజినల్ చూపించి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందాలని ప్రజలకు ఆయన ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

తొలగించిన గోడను వెంటనే నిర్మించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో తొలగించిన గోడ వెంటనే నిర్మించాలని క్రీడాకారులు, పాదచారులు, విద్యార్థులు క్యాంప్ గ్రౌండ్లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్యాంపు గ్రౌండ్ చుట్టూ ఉన్న గోడ కూలగొట్టారని దీంతో క్రీడాకారులకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. పక్కనే ఉన్న రోడ్డు మీద నుంచి వాహనాలు క్యాంపు గ్రౌండ్ లోపటికి వస్తున్నాయని, వాళ్లకు క్రికెట్ ఆడే బాలు తగిలి గాయాలవుతున్నాయన్నారు. కావున తక్షణం గోడ నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన ఉపయోగం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జాడి రాజు ,బీసీ సంఘం నాయకులు మురళి యాదవ్ , బీఎంపీ పార్టీ పట్టణ అధ్యక్షులు మోసిన్, క్రీడాకారులు గురుదేవ్, సుఖేందర్ సింగ్, గురు ప్రీత్ సింగ్, ఆసిఫ్, శ్రీనివాస్, అంజయ్య. ఆతీఫ్, నసర్‌బాబా, జానీ బాబా, ఆర్ఎంపీ గౌస్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని కాపాడుకుందాం: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-దేవరకొండ

భారతదేశ విద్యారంగాన్ని కాపాడుకుందాం దేశాన్ని కాపాడాలని లక్ష్యంతో ఈ నెల 12న ఐక్య విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో చలోపార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి భూడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం కరపత్రాలను ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య ప్రగతిశీల 16 విద్యార్థి సంఘాల అన్ని ఒకే వేదికపై వచ్చి యునైటెడ్ స్టూడెంట్ ఆఫ్ ఇండియా పేరుతో యునైటెడ్ స్టూడెంట్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి భారత దేశంలో విద్యా ఉపాధి రంగాన్ని రక్షించే పోరాటాన్ని బలోపేతం చేయడంలో చేతులు కలపాలని విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు. భారత ప్రజాసామాన్ని రాజ్యాంగ పరిరక్షణ పోరాడుతున్న విద్యార్థిలో లోకానికి, ఈపార్లమెంట్ మార్పు నిర్వహణకు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, శ్రీలత, నిర్మల, ప్రేమలత, శ్రావణి అనిత, విజ్ఞత, భవిత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటమి గెలుపునకు సంకేతం

- కార్యకర్తలు అధైర పడొద్దు: మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



నవతెలంగాణ-మర్రిగూడ

ఓటమి గెలుపు కొరకు సంకేతం అని కార్యకర్తలు అధైర్య పడకూడదని అధికారం శాశ్వతం కాదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని విజయ గార్డెన్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ అధ్యక్షతన జరిగిన నాంపల్లి, మర్రిగూడ మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమంతుడు నేని ఊరు ఉండదు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఉండదని అన్నారు. కార్యకర్తలంతా అధైర్య పడకుండా పార్లమెంటు,స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. అనంతరం పాల్వాయి శ్రవంతి మాట్లాడుతూ.. మార్పు కోరుకున్న ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరును పరిశీలన చేస్తారని అన్నారు. ఓడినా గెలిచినా ప్రజల మధ్యన ప్రజల కొరకు ప్రతినిత్యం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్,నాంపల్లి రైతు బంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు, వెంకటేశ్వరరావు,బ్యాంకు చైర్మన్ లు బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్ డిమా ండ్ చేశారు.శుక్రవారం మండ లంలోని భీమ్లాతండాలో ఈవిషయమై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో శంకర్, శంభయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని రెడ్డిగూడెంలో గుండాల లింగయ్య స్మారకార్థం మూడు జిల్లాల స్థాయి క్రికెట్ క్రీడలను నిర్వహిస్తున్నట్టు నిర్వాహక కమిటీ సభ్యులు బరపటి సాగర్, గుండాల మహేష్ తెలిపారు.ఈ క్రీడలను శుక్రవారం గ్రామ సర్పంచ్ బరపటి ఉపేందర్ ప్రారంభించి మాట్లాడారు.క్రీడాకారులు క్రీడలను స్నేహపూర్వకంగా తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగయ్య కుమారులు మహేష్, సుమన్, గుండాలవెంకన్న, తునికి మహేష్, భూపతిలింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



అభయహస్తం దరఖాస్తులను 12 లోగా డేటా ఎంట్రీ చేయాలి

- ఒక్క దరఖాస్తూ బయటకు రావొద్దు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అభయహస్తం 6 దరఖాస్తుల డేటా ఎంట్రీ 12వ తేదీకెల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు దరఖాస్తుదారుల పూర్తి సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు.పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా ఆపరేటర్లు ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు అందరూ ఈరోజు సాయంత్రం నుండి డేటా ఎంట్రీ ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జనవరి 12వ తేదీ నాటికి ప్రజాపాలన వెబ్‌సైట్‌లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు ఆపరేటర్లు కృషి చేయాలన్నారు.తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరిచిన వాటిని డేటా ఎంట్రీ అయిన తర్వాత దరఖాస్తులు వేరొక రూములో జాగ్రత్తపర్చాలని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం డేటా ఎంట్రీ కోసం 489 మంది బృందాలు డేటా ఎంట్రీ కోసం అని ఏర్పాటు చేశామని తెలిపారు.ఆన్‌లైన్‌లో ఒక దరఖాస్తు అప్‌లోడ్ చేసినందుకు రూ.5 చొప్పున చెల్లిస్తామని తెలిపారు.పనిచేసే వారందరికీ అక్కడే భోజన సదుపాయం ఏర్పాటు చేశామని తెలిపారు. దరఖాస్తు నమోదు చేసిన తర్వాత వచ్చే యూనిట్ నెంబర్‌ను రెడ్ పెన్నుతో దరఖాస్తుపై బాగాన రాయాలన్నారు. దరఖాస్తు కుడి పక్కన డేటా ఎంట్రీ ఆపరేటర్ సంతకం



చేయాలని తెలిపారు. డేటా ఎంట్రీ పక్కగా జరగాలన్నారు, ఈ డేటా ఆధారంగానే లబ్ధిదారులకు సంక్షేమఫలాలు అందిస్తామన్నారు.డేటా ఎంట్రీలో తప్పులు జరిగినా లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందని, జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలన్నారు.అనంతరం డేటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, ఈడియం గఫార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్య సహకార పారిశ్రామిక సంఘం నామినేషన్ల ప్రక్రియ

- 33 నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపల్ పరిధిలోని కొమరబండ గ్రామంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో మత్స్య సహకార పారిశ్రామిక సంఘం నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ ఎస్సై సాయి ప్రశాంత్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.గ్రామంలో మత్స్య సహకార పరిశ్రమ సంఘం నామినేషన్లు 33 దాఖలైనట్లు ఎన్నికల అధికారి వాసిరెడ్డి అశోక్ తెలిపారు.290 మంది సభ్యులు ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఆదివారం విత్‌డ్రాల్ ఉంటాయన్నారు.ఈనెల 12వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్తులు సహకరించాలన్నారు.ఏది ఏమైనా మత్స్య సహకార పారిశ్రామిక సంఘం ఎన్నికలు గ్రామంలో రసవత్తరంగా మారనున్నాయి.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మద్దిరాల

మండలపరిధిలోని మామిళ్ల మడవ గ్రామానికి చెందిన దొడ్డ సరేందర్‌రెడ్డి, గుగులోతు నాగేష్, జయమ్మ, ఆంగోత్ వెంకన్న బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఆ పార్టీ జిల్లా నాయకులు నూకల జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వాసంపల్లి వెంకట్‌రెడ్డి, భిక్షం, ఆంగోత్ వెంకన్న, భూక్యారవి, వాసు, భూక్యామల్సూరు, షేక్‌ఖాశీం, కొంపెల్లిరవి,పోతుగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని గాలి రమేశ్‌నాయుడు అన్నదాన సన్నిధానంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు అన్నదానం చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా అన్నదాన సన్నిధానం నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ కోదాడలో హిందూ, ముస్లిం భాయి భాయి అనే విధంగా హిందువులు రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఇవ్వడం ముస్లిం సోదరులు అయ్యప్ప స్వాములకు అన్నదానాలు చేయడం ఎంతో ఆదర్శమన్నారు. అన్నదాతలను ఆయన అభినందించారు. పుణ్య కార్యాలకు మతాలు అడ్డుకావని నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాదావలి , బాజాన్, అలీ,జహీర్ , రఫి, ఇమ్రాన్, ముస్తఫా, ఖాశీం,మాజీ వార్డు సభ్యులు సీతారాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకూ న్యాయం

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం తహసీల్దార్ టీం ఆధ్వర్యంలో మున్యానాయక్‌తండా,చివ్వెంల ఎంపీడీఓ టీం ఆధ్వర్యంలో లక్ష్మీనాయక్‌తండా, పులితండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.మున్యానాయక్‌తండాలోని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి దరఖాస్తులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలకు అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు.ఆయా కార్యక్రమాలలో జెడ్పీ సీఈఓ సురేష్, స్పెషల్ ఆఫీసర్లు జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరావు, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, ఎంపీఓ గోపి,వెటర్నరీ డాక్టర్ సంతోష్, మల్లయ్య, డిప్యూటీతహసీల్దార్ ఝాన్సీ, సర్పంచులు బికారి, జూలకంటి సుధాకర్‌రెడ్డి,సుజాత వెంకన్న, ఎంపీటీసీ సుశీలసాగర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు వీరన్ననాయక్, చింతమల్ల రమేష్, వెన్న మధుకర్‌రెడ్డి, నంద్యాల నరేష్‌రెడ్డి, నాగునాయక్, రాములునాయక్, అంబి, భగవాన్‌సింగ్, రవి, శ్రీను, కోటి, రాజు, వీరు, సింగ్, నీలాబాయి పాల్గొన్నారు.

గ్యారెంటీ పథకాలతో పేదలకు న్యాయం

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో పేదలకు సరైన న్యాయం జరుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా హామీలను అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు.త్వరలో ప్రభుత్వం దివ్యాంగులకు మహిళలకు రైతుబంధు పేదలందరికీ వర్తింపజేస్తుందన్నారు. ధరణిని రద్దుచేసి రైతులందరికీ ఉపయోగపడే విధంగా గోమాత పేరుతో ఏర్పాటు చేస్తున్న పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. తిమ్మాపురం గ్రామంలో గ్రామస్తులు తమ గ్రామానికి గతంలో బస్సు సౌకర్యం ఉండేదని, నేడు బస్సు సౌకర్యం లేకుండా పోయిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే ఆయన డిపో మేనేజ్‌తో మాట్లాడారు.త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ సందీప్‌కుమార్, ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, ఉపాధ్యక్షులు ధరూరియోగానందాచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నర్సింగశ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ పాలేల్లి సురేష్ పాల్గొన్నారు.



జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-మద్దిరాల

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు మార్త కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేలుకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామల విద్యార్థులు ఇంటర్ డిగ్రీ చదవడం కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు.ప్రయివేట్ కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్న పరిస్థితి ఉందన్నారు.విద్యార్థుల భవిష్యత్ కోసం మద్దిరాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్,ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడు సుల్తాన్ నరేష్,మల్లారపు వెంకన్న, కాశయ్య, కసనబోయినలింగమూర్తి, దండెంపల్లిఉమేష్, నాయకులు ఉన్నారు.



శోభాయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పురాతన వేణుగోపాలస్వామి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు భాగంగా ఈ నెల 9వ తేదీన ఉదయం 4:30 గంటల నుండిజరపనున్న శోభాయాత్రను విజయవంతం చేయాలని ఈవో గుజ్జుల కొండారెడ్డి కోరారు. శుక్రవారం పట్టణ ప్రముఖులచే స్థానిక ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు శోభాయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భక్తులు, మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, పురప్రముఖులు గుండా రమేశ్, మాజీ సర్పంచులు సూర్యప్రకాష్,గొట్టెరామయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, బెల్లంకొండసైదులు, పులిచింతలనారాయణరెడ్డి, అరవింద్‌రెడ్డి, తూములవెంకటేశ్వర్లు,దాచేపల్లి దయాకర్‌రెడ్డి,కామిశెట్టి నందయ్య,గళ్ల వెంకటేశ్వర్లు, అర్చకులు రాఘవాచార్యులు, నరసింహచార్యులు, రామకృష్ణమాచార్యులు, దామోదరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.





'ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన పేదలకు కచ్చితంగా అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ప్రజాపాలన గ్రామసభ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.6 గ్యారంటీ పథకాల కోసం రాష్ట్ర ప్రజలు ఆశలతో ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలు, పల్లెలలో పది రోజులుగా గ్రామ సభ ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరిస్తున్నారని , దరఖాస్తు పెట్టుకున్న ప్రతిపథకాన్ని పునర్‌పరిశీలించి పేదలకు ఆ పథకాన్ని అందించాలన్నారు. రేషన్ కార్డు లేని వారికి వెంటనే రేషన్ కార్డులు అందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, పి.కృష్ణ,కె.నవీన్, మరియన్న,భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

- డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-అర్వపల్లి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం హెచ్చరించారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ గ్రూప్‌లో రెచ్చగొట్టే విధంగా చేసినట్లయితే గ్రూప్ అడ్మిన్‌పై మొదటిగా చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా సోషల్ మీడియాలో పోస్ట్ నమోదు చేసిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసి వారి యొక్క మొబైల్ ఫోన్ సీజ్ చేస్తామన్నారు. సోషల్ మీడియాలో అలా చేసిన ఇద్దరిపై కేసు నమోదైందన్నారు.ఆయన వెంట ఎస్సై అంజిరెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

ఉపాధ్యాయులెదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ కోరారు.మండలకేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై తమ సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందన్నారు. ఈనెల 7న తిరుమలగిరిలో జరిగే జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు ఉపాధ్యాయుల హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు జనార్దన్, శ్రవణ్‌కుమార్, వేణు, చిరంజీవి, రామకృష్ణ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దామోదర్,మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.వీరస్వామి, కె.చంద్రశేఖర్,కోశాధికారి డి. శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన విశ్రాంత ఉద్యోగులు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం విశ్రాంతఉద్యోగుల సంఘం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు పాలవరపు సంతోష్, కార్యదర్శి పుల్లయ్య కోశాధికారి సంపత్ రావు,రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు ఓరుగంటి సత్యనారాయణ,తాళ్లపల్లి యాదగిరి, కార్యవర్గ సభ్యులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దాసు, లింగయ్య, లక్ష్మమ్మకృష్టారెడ్డి,సుదర్శన్, యాకయ్య, రాజయ్య, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అర్వపల్లి

టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు సోంబాబు అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు.మండల అధ్యక్షునిగా కాకి సీనయ్య, ఉపాధ్యక్షునిగా డి.బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా నోములవెంకటేశ్వర్లు, కోశాధికారిగా చొల్లేటి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా జటంగి లింగస్వామి, అశోక్ వెంకన్న ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నిక పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు ఉపాధ్యాయ సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తామన్నారు.





7న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ఈనెల 7న తిరుమలగిరిలో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లాకమిటీ విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని, సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయకోశాధికారి గుల్ల వెంకటయ్య కోరారు.శుక్రవారం ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి పి.ధారాసింగ్ ,పాతర్లపహాడ్ కాంప్లెక్స్ హెచ్‌ఎం బి.వెంకటయ్యలతో కలిసి ఆయన ఆవిష్కరించారు.సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య,ప్రధాన కార్యదర్శి చావా రవి హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి.కరుణాకర్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి చిలుక రమేష్,ఆర్.చంద్రయ్య,నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు రిమాండ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పశువుల సంత ముందు గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుబడి చేసి రిమాండ్‌కు పంపిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం హుజూర్‌నగర్‌రోడ్‌లోని పశువుల సంత ముందు ముగ్గురు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు టౌన్ ఎస్ఐ రామాంజనేయులు సిబ్బందితో కలిసి వెళ్లి పశువుల సంత వద్ద ఇద్దరు పురుషుల ఒక మహిళను అదుపులోకి తీసుకుని వారిని తనిఖీ చేయగా వారి వద్ద 30 గ్రాముల గంజాయి పాకెట్‌ల రూపంలో దొరికినది. వారిని విచారించగా వారు పట్టణంలోని మాత నగర్కు చెందిన చింతల అరవింద్,అంబేద్కర్‌కాలనీకి చెందిన కంచెర్ల ప్రదీప్, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బుధవాడ గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌బీ.అరవింద్ , ప్రదీప్ ఇద్దరు స్నేహితులు, ఇద్దరూ కలసి స్నేహితులతో చెడు తిరుగుళ్ళు తిరుగుతూ సిగరెట్ల నందు గంజాయి నింపుకొని తాగడానికి అలవాటు పడ్డారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట దగ్గర గల బుధవాడకు చెందిన షేక్ మస్తాన్ బీ అలియాస్ భూలక్ష్మి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి కొనుగోలు చేసిన గంజాయిని కోదాడకు వచ్చి అప్పుడప్పుడు గంజాయి వీరికి ఎక్కువ రేటుకు అమ్ముతుండగా వీరిద్దరూ గంజాయి పాకెట్స్ కొనుగోలు చేసి సేవిస్తున్నారు. అదే విధంగా నిన్న కూడా సదరు భూలక్ష్మి వీరికి రూ. 20 రెండు గంజాయి పాకెట్స్ అమ్మగా అందిన సమాచారం మేరకు పట్టుబడి చేసి వీరి వద్ద నుండి 30 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.వీరిని పట్టుబడి చేయడంలో కీలకంగా వ్యవహరించిన పట్టణ సీఐ రాము, ఎస్సై రామాంజనేయులు, సిబ్బంది హుస్సేన్‌గౌడ్, మట్టపల్లి సైదులు, సుధలను డీఎస్పీ ప్రకాష్ అభినందించారు.పట్టుబడిన ముద్దాయిలను న్యాయస్థానంలో హాజరుపరిచారు.



అయోధ్య రామయ్య అక్షంతల వితరణ

- దేవాలయ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామాలయం అక్షంతలను స్థానిక శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్యలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అక్షంతలను గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రదర్శనగా రాముని పాటలతో ,కోలాటాలతో తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షతలు ఇంటికి ఇచ్చిన తర్వాత వాటిని వృద్ధి చేసుకొని దేవుని పూజా మందిరంలో పెట్టుకోవచ్చన్నారు. 22 జనవరి అయోధ్యలో శ్రీ బాల రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠజరుగుతున్న సమయంలో స్థానిక పార్వతీశంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 11 గంటలకు పూజా కార్యక్రమం అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని చూడడానికి ఏర్పాటు, హారతి మరియు ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.ఆ రోజు సాయంత్రం సూర్యుడు అస్తమించిన తరువాత (రాత్రి) తమ ఇంటి ముందు కనీసం 5 దీపాలు వెలిగించాలి అని కోరారు ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలు ఆహ్వానితులేన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీరామ్ శర్మ ,దేవాలయ కమిటీ మాజీ చైర్మెన్లు కాప రవికుమార్, దేవిరెడ్డి నర్సిరెడ్డి, నారాయణరెడ్డి,యాస ముత్తారెడ్డి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శులు బద్దం వెంకటరెడ్డి,చురుకంటి చంద్రారెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య శ్రీనివాస్‌రెడ్డి,సభ్యులు మద్ది సంజీవరెడ్డి,జక్కుల ఉప్పలయ్య, బత్తినిలక్ష్మయ్య, శ్వేత, వరలక్ష్మి, భవాని, అనంతలక్ష్మి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | జనవరి 06. 2024 | www.navatelangana.com

కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కళాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందేలా చూస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల ఒగ్గు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు మల్లెల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రీమల్లికార్జున స్వామి ఒగ్గు కళాకారుల సంఘం 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, మల్లెల ఇస్తారి, బండి ఎర్రప్ప, ఒగ్గు మల్లేష్, బండి శ్రీను, మల్లెల రాజశేఖర్, జుకంటి స్వామి జుకాంటి మధు, సాయికుమార్, జూకంటి మల్లేష్,ఒగ్గు మహేష్, ఇక్కిరి బాబు, ఒగ్గు చింటు, జూకంటి మల్లేష్, సాయికుమార్, కర్రే మహేశ్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్జి సూర సుమలత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



నవ తెలంగాణ 2024 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను శుక్రవారం కోర్టు కార్యాలయం ఆవరణలో ఆలేరు సివిల్ కోర్ట్ జడ్జి డాక్టర్, సూర సుమలత, నవతెలంగాణ రిపోర్టర్ యేలుగల కుమా రస్వామి తో కలిసి ఆవిష్కరి ంచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కొరకు నవ తెలంగాణ దినపత్రిక పక్షపాతం లేకుండా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ అశోక్ , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

● కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలని భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను పాలకులం కాదని, సేవకులమనే భావన ప్రజల్లో కల్పిస్తామన్నారు. ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు అందినప్పుడే తమ ఆశయం నెరవేరుతుందన్నారు. అందులో భాగంగానే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజా పరిపాలన ఈ నెల 6 వరకు కొనసాగుతుందన్నారు ఎవరు అధైర్య పడకుండా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎవరైనా దరఖాస్తు ఫారాలు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో నెల రోజుల్లో కొత్త రేషన్ కార్డుల కోసం అప్లికేషన్స్ అందజేస్తామన్నారు. రేషన్ కార్డు లేని వారు సైతం పథకాలకు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేశం యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ లింగస్వామి ఎంపీడీవో బాల శంకర్, తహసీల్దార్ వీరాబాయి, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి ,భారత లవ కుమార, నరసింహరెడ్డి కౌన్సిలర్లు మోటే రజిత రాజు ,భోగ భానుమతి విష్ణు ,నోముల బసవ రెడ్డి ,జగన్ రెడ్డి, వెంకటేశం, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

● అడ్వైజర్ మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



భవిష్యత్తులో జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని అడ్వైజర్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణరాజు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లిలో మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న అంతర్ రాష్ట్ర కళాశాల క్రీడా పోటీలలో భాగంగా డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చౌటుప్పల్ క్రీడా మైదానంలో శుక్రవారం మూడవ రోజు జరిగిన క్రికెట్ పోటీలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ మహాత్మ గాంధీ యూనివర్సిటీ వర్సెస్ కాకతీయ డిగ్రీ కాలేజ్ నల్గొండ తలపడ్డాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి రాష్ట్రానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ మ్యాచ్ లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఐదు వికెట్ల తేడాతో గెలుపొం దింది.ఈ మ్యాచ్ లో అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి విజయ 15 పరుగులు కొట్టి, బౌలింగ్లో నాలుగు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అబ్జర్వర్ శ్రీనివాస్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ&ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ కుమార్ సాహు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దిలీప్ కుమార్ ఫ్యాకల్టీ మెంబర్లు జె.ప్రసాద్, విజయరాణి తదితరులు పాల్గొన్నారు

కోర్టు నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు కోర్టు నూతన భవనానికి ఏర్పాటు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా న్యాయవాదులు శాలువా పూలమాలలతో, మేమెంటో చిత్రపటం అందజేసి ఘనంగా సన్మానించారు. అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని న్యాయవాదుల ఇండ్ల స్థలాల సాధనకు కృషి కృషి చేస్తానన్నారు. జిల్లాలోని కోర్టులకు నూతన భవనాల ఏర్పాటుకు, ప్రభుత్వం నుండి వచ్చే నిధులను వెంటనే మంజూరు చేసే విధంగా చూస్తాను అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతనసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బార్ సోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య,ఆలేరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గొట్టిపాముల సాయికృష్ణ, ఉపాధ్యక్షులు దప్పు వీరస్వామి, గొట్టిపాముల బాబురావు, జూకంటి రవీందర్, సుధా గాని శ్రీహరి, మొగుళ్ళ రాజిరెడ్డి, హరికృష్ణ, గ్యార పోశెట్టి, రవికుమార్, వనం రాజు, అడ్వకేట్ సంతోష్,భీమగాని హరిబాబు , తదితరులు పాల్గొన్నారు.

సేఫ్ జోన్‌గా హౌసింగ్ బోర్డు

నవతెలంగాణ-భువనగిరి



ప్రజా పాలనలో హౌసింగ్ బోర్డ్ కాలనీ కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిసిపి రాజేష్ చంద్ర గురువారం హౌసింగ్ బోర్డ్ కాలనీ ని సేఫ్ జోన్ కాలనీగా తీర్చిదిద్దుతాం అన్న మాట ప్రకారం శుక్రవారం సీఐ సుదర్ కృష్ణ సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకై 10,26వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో 8 ఎంట్రెన్స్ 3 అవుట్ రోడ్స్ ఉన్నాయని వారు గుర్తించారు. డీసీపీ రాజేష్ చంద్ర ఆఫీసులో హౌసింగ్ బోర్డ్ కాలనీ 10 26 వార్డుల కౌన్సిలర్లు వార్డ్ ముఖ్యులతో చర్చించారు .ప్రజల సహకారంతో ఈ నెల 15 సంక్రాంతి వరకు హౌసింగ్ బోర్డ్ కాలనీ సేఫ్ జోన్ ముందుగా చేసుకుందామని అన్నారు. తర్వాత మిగతా వార్డులలో మరియు గ్రామాలను సేఫ్ చేసుకుందామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక వార్డు కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ డీసీపీ చెప్పిన విధంగా మనమందరం కలిసి కాలనీ అభివృద్ధిలో పాల్గొని ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డ్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ ,వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అహసానుల్లా ,పిస్సాని బలరాం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, పాండు ,సర్వేశం శేఖర్ పాల్గొన్నారు.

విప్లవోద్యమ మహానేతకు ఘన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సుదీర్ఘకాలం విప్ల వోద్య మంలో పనిచేసి, ప్రజా దరణ పొందిన విప్లవ యోధుడు, టంగు టూరు మాజీ సర్పంచ్ కట్ట నర్సింహారెడ్డి (కట్ట నర్సన్న) 35వ వర్ధంతిని ఆలేరు పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి బెజాడి కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి రైతు కూలీ సంఘం నాయకుడిగా ఎన్నో ప్రజా పోరాటాల్లో ప్రజల్ని కూడగట్టాడని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా కార్యదర్శి చిరబోయిన రాజయ్య, ఐ.ఎఫ్.టీ.యు. జిల్లా అధ్యక్షులు పల్లె సుదర్శన్, న్యూ డెమొక్రసీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి కుమార్, తమ్ముడి అంజయ్యవంగాల నర్సింహారెడ్డి, కొంగరి సాయి రాం, కుర్రి సత్యనారాయణ, తమ్ముడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ క్రీడలు ,సంక్రాంతి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలోని చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి ,జాతీయ యువజన దినోత్సవాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి, జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 12 ,13 ,14 భువనగిరి సి.ఎస్.ఎన్. ఆర్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్ లో నిర్వహించే జిల్లాస్థాయి గ్రామీణ క్రీడలు ,సంక్రాంతి సంబరాల పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన సంఘాలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ హై స్కూల్ప్రధానోపాధ్యాయులు గిరివర్ధన్. ఉపాధ్యాయులు, నాయకులు ,సోమవారం శంకర్, మద్యం జంగయ్య, నరేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ఈనెల 12, 13, 14 తేదీల్లో భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో జిల్లా యువజన సంఘాలసమితి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడలు విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో క్రీడా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్, మునగ రాములు, చిలుకూరి సత్తిరెడ్డి, మస్కు నరసింహ, నానాచర్ల రమేష్, కంకణ శ్రీనివాస్, కట్ట యాదగిరి, వంశీ ఉన్నారు.

అర్హులైన వారికి ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని మొగిలిపాక, కేర్చిపల్లి, వెల్వర్తి, జంగారెడ్డిపల్లి గ్రామాలలో ప్రజా పాలనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మొగిలిపాక లో ఎంపీపీ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను. అర్హులైన వారందరికీ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముద్దసాని శశికళ రెడ్డి, వసల అన్నా మేరీ శౌరి, మల్లెల మంజుల, శివరాత్రి ఎల్లమ్మ, ఎంపీటీసీ లు వసల జ్యోతి విజయ్, తుమ్మల వెంకట్ రెడ్డి, బూడిద సత్తమ్మ యాదయ్య,మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ గీతా రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎపిఓ కేదారేశ్వర్,ఆర్ ఐ మనోహర్, కర్నాటి రెడ్డితదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పొట్టిమర్రి వద్ద వైన్స్‌లో చోరీ చేసిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను 24 గంటల్లో రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి పోలీసు బృందం పట్టుకున్నారు. గురువారం రాత్రి యాదగిరిగుట్ట ఏసీపీ శివరాం రెడ్డి యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి లు రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి తో కలిసి విలేకరులకు వివరాలువెల్లడించారు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో రాజపేట సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి టీమ్ వారు రాజపేట సమీపంలోని పాముకుంట చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ పైన యాదగిరి గుట్ట నుండి అనుమానాస్పదంగా వస్తుండగా వారిని ఆపి చెక్ చేయగా వారి వద్ద రూ.4,45,000 నగదు ,10 మద్యం సీసాలు ఉన్నాయి. వారి వద్ద ఉన్న బైక్ కి సంబంధించిన ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకపోవడం తో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా సదరు ఇద్దరు దొంగలు 3వ తేదీన వైన్ షాప్ లో వ్యర్ధ పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. దీనితో పాటుగా సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనం,సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైన్ షాప్ లో దొంగతనం చేసినట్టు విచారణలో తేలింది .వీటితో పాటు గతం లో కరీంనగర్, మెదక్ ,హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో లో దొంగతనం కి పాల్పడి జైల్ కి వెళ్ళొచ్చారు. పంచనామా నిర్వహించి నగదు, మద్యం సీసాలు, బైక్ ను సీజ్ చేశారు. వారిని అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్ కి జె.ఎఫ్.సి.ఎం కోర్టు ఆలేరు కి పంపినట్టు చెప్పారు.24 గంటల్లో చోరీ కేసును ఛేదించి అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకున్నందుకు ఎస్సై పోలీసు సిబ్బందిని వారు అభినందించారు.

దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో, దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, మండల అధికారులు, పూర్ణచందర్‌రావు, ఎంఈఓ, మండల కన్వీనర్, ఇంజ మహేష్ మాదిగ, వార్డు సభ్యులు, కల్లెం వందు గౌడ్, ఇంజ సోనీ స్టీవెన్, ఇంజ శ్రీరాములు, పెంట సిద్దులు, పెంట అంజనేయులు, కిష్టయ్య, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో న్యాయవాదులు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని న్యాయవాదుల ఇండ్ల స్థలాల సాధనకు కృషి కృషి చేస్తానన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో బార్ సోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య,ఆలేరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గొట్టిపాముల సాయికృష్ణ, ఉపాధ్యక్షులు దప్పు వీరస్వామి, గొట్టిపాముల బాబురావు,జూకంటి రవీందర్, గుండ్ల స్వామి, సుధా గాని శ్రీహరి,మొగుళ్ళ రాజిరెడ్డి, హరికృష్ణ, గ్యార పోశెట్టి, రవికుమార్, వనం రాజు, అడ్వకేట్ సంతోష్,భీమగాని హరిబాబు , తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం అభయ హస్తంతోనే సాధ్యం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



ఇందిరమ్మ రాజ్యం అభయ హస్తం తోనే సాధ్యమని ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి శుక్రవారం అన్నారు.చౌటుప్పల్ మండలం ఎల్లగిరి నేలపట్ల స్వాములవారి లింగోటం గ్రామాలలో ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి తహసీల్దార్ హరికృష్ణ ఎంపీడీవో సందీప్ కుమార్ సర్పంచులు రిక్కల ఇందిరసత్తిరెడ్డి చెట్ల వేణుగోపాల్ గౌడ్ ఆకుల సునీత ఓ.ఎస్.సి ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్య గౌడ్ గంగాపురం గంగాధర్ గౌడ్ సాయి రెడ్డి బుచ్చిరెడ్డి ఏపీఎం హరినాయక్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిర్మూలనకు చర్యలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బెల్ట్ షాపుల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటు న్నట్లు ఆలేరు ఎక్సైజ్ టి.దీపిక అన్నారు. ఆలేరు ఎక్సైజ్ కార్యా లయం లో ఆమె శుక్రవారం మాట్లా డారు ఎన్నికల అనంతరం బెల్టు షాపుల నిర్మూలనకు, ప్రభుత్వ ఆదేశాల అనుసారం విధులు నిర్వహిస్తు న్నామన్నారు. ఆలేరు ఎక్సైజ్ పరిధిలో కొత్త లైసెన్సులు తీసుకున్న, లైసెన్సుదారులు, ఎక్సైజ్ శాఖ విధి విధానాలకు అనుగుణంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించాలన్నారు. బెల్ట్ షాపులను ప్రోత్సహించ వద్దన్నారు. ఆలేరు ఎక్సైజ్ పరిధిలోని ఆలేరు, మోటకొండూరు, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల పరిధిలో నాటుసారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకు న్నామన్నారు. మద్యం ప్రియులు బహిరంగంగా మద్యం సేవించరాదన్నారు.

19వ వార్డులో ప్రజాపాలన

నవతెలంగాణ - భువనగిరి రూరల్

పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో 19వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల పథకాలను చెప్పిన విధంగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో అమరేందర్, భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి, ఎలక్షన్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభయ హస్తం దరఖాస్తుకు నేడు చివరి రోజు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అభయహస్తం దరఖాస్తులు స్వీకరణకు నేడు చివరి రోజు అని చౌటుప్పల్ తహసీల్దార్ శివకోటి హరికృష్ణ శుక్రవారం తెలిపారు.ఇప్పటివరకు దరఖాస్తులు చేయనివారు ఎవరైనా ఉంటే నేడు శనివారం చివర రోజు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల లో అందజేయాలని తెలిపారు. అధికారులు ఉండి అందుబాటులో లేకుంటే సంబంధితులు ద్వారా అభయ హస్తం దరఖాస్తులు ఇవ్వవచ్చు అని తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని వహిల్వాస్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, ఆతని కుమారులు ఎలిమినేటి మనోజ్ రెడ్డి, ఎలిమినేటి మణిత్ రెడ్డి లు వలిగొండ మండల స్థాయి క్రికెట్ పోటీలను ఎద్దులగూడెం స్టేజి వద్ద గల క్రికెట్ మైదానంలో శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు, క్రికెట్ టీం జట్టు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని శ్రీ సరస్వతీ కళాశాలలో శుక్రవారం జాగృతి పోలీస్ కళాబృందం చే రాజాపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు,డ్రగ్స్,గంజాయి, మొబైల్ ఫోన్ వాడ వల్ల జరిగే నష్టాల గురించి కళాకారులు కృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సోమనాని సురేందర్, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, కానిస్టేబుల్ శ్రీనివాస్, వెంకటేశం, అధ్యాపకులు గుర్రం పాండరి, కృష్ణకర్నాకర్ అనిల్, శ్రవణ్ కుమార్ రెడ్డి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు అన్నారు. ఆలేరు మండలం మంతపురి, శర్బ నాపురం గ్రామాలలో శు క్రవారం ప్రజా పాలన లో హాజరై మాట్లాడారు. ఆరు గ్యారెంటీ పథకాల విజయవంతం కొరకు చేపట్టిన ప్రజా పాలన లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తులు నింపే క్రమంలో తప్పులు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పారుపల్లి కవిత, సెక్రెటరీ గొట్టం శ్రీకాంత్ రెడ్డి , ఎమ్పిఒ ఎం.ఎ సలీం , ప్రజా ప్రతినిధులు , వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎంపీ కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి సహకా రంతో సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలి పారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్ రాజు, వర్గం శంకర్యమారభోయిన వెంకటేష్, చిపల ఆశోక్,నారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త బబితకు ఘన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలోని కొలనుకాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గాడి పెళ్లి బబిత అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం వారి కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ పరామర్శించారు. ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వార్డు అధ్యక్షుడు సిస సత్తయ్య, గుత్త రాజు ,పట్టణ కార్యదర్శి దయ్యాల సంపత్ ,మాజీ వార్డు సభ్యుడుకుంకల రామకృష్ణ, ఎండి ఫయాజ్ , చిట్టిమల్ల వెంకటేష్, దుడుక గణేష్, గట్టు శ్రీను, బీసీ సెల్ అధ్యక్షుడు సిద్దిరాజు ఉన్నారు.

ఆలయానికి రూ. 25వేల విరాళం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం కొరకలు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రఘునాథపురం శ్రీ దనలక్ష్మి మెడికల్ హాల్ యజమాని దెందె శ్రీధర్ మంజుల దంపతులు శ్రీ స్వామివారి ధూప దీప నైవేద్యం కు ఫిక్స్ డిపాజిట్ కు ఆయన పుట్టినరోజు సందర్భంగా రూ. 25000 శుక్రవారం దేవస్థానం వైస్ చైర్మన్ రాచకొండ వెంకటేశం కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ దంపతులకు ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు యాదగిరి చార్యులు వేద ఆశీర్వచనం చేశారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేష్ సామల భాస్కర్ పాకాల బాబూరావు చింతకింది శ్రీనివాస్ శ్రీధర్ రావు గంజి పాండురంగం కటకం సంతోష్ ఉప్పల రమేష్ చిప్ప సుదర్శన్ పాల్గొన్నారు.



స్పీకర్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర స్పీకర్ ప్రసాద్‌ను శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్ ప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మెకానిక్ పోస్టులను భర్తీ చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్‌లో శ్రామిక్ మెకానిక్ పోస్టులు అన్ని డిపోలో ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షులు సంపత్, యువసేన రాష్ట్ర అధ్యక్షులు దండు నరేశ్ శుక్రవారం హైదరాబాద్ లో ఎఐసీసీ కార్యదర్శి డా ఎస్ఎ.సంపత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ శ్రీకాంత్ నరేష్ శేఖర్ వెంకటస్వామి రవీందర్ పాల్గొన్నారు

చైర్మెన్ పీఠం ఎవర్ని వరించునో..!



- నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్‌లకు అవిశ్వాస గండం
- బలపరీక్షకు నేడు ముహూర్తం ఫిక్స్
- నువ్వా,నేనా...అనే రీతిలో కొనసాగుతున్న టెన్షన్

నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్‌లపై అవిశ్వాస తీర్మానాలు ఊపందుకుంటున్నాయి. నందికొండ మునిసిపాలిటీలో ఇప్పటికె రెండు దఫాలుగా అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టాలని కోరుతూ కౌన్సిలర్లు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.నందికొండ మునిసిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష రెడ్డి,వైస్ చైర్మెన్‌మంద రఘువీర్ అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలకు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసానికి సిద్ధమయ్యారు.

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీలో మొత్తం 11 మంది కౌన్సిలర్లు ఉండగా, బీఆర్ఎసకు ఏడుగురు ఉన్నారు. అందులో నలుగురు కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. కౌన్సిలర్లు మొత్తం 11మంది చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టాలని గతంలో రెండు సార్లు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అవిశ్వాసం పై చర్చించేందుకు6వ తేదీ ముహూర్తం ఖరారైంది.

చైర్‌పర్సన్‌పై అసంతృప్తి

మున్సిపాలిటీలో కొన్ని రోజులుగా బీఆర్ఎస్‌లో ముసలం కొనసాగుతుంది. బీఆర్ఎస్ పార్టీలోని అసమ్మతి కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్, లను తప్పించాలని ప్రయత్నాలు ప్రారంభించారు. నందికొండచైర్‌పర్సన్‌పై ఎలాంటి అసమ్మతి లేదని, అంతా సజావుగా ఉందని గత బీఆర్ఎస్ అధిష్ఠానం భావించింది. అయితే బహిరంగంగా అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌ను తప్పించాలని నిర్ణయానికి రావడం చర్చనీయాంశమైంది. ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఉన్న నాగార్జున సాగర్ (నందికొండ) నూతనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీ కావడం అధికార పార్టీ చైర్‌పర్సన్ ఉండి మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కారం కావడంలేదని, ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని గతంలో కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగేండ్ల చైర్‌పర్సన్‌పాలనలో ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తెచ్చింది లేదని వారు ఆరోపించారు. వార్డుల్లో నిధుల సమస్యతో ఎక్కడి పనులు అక్కడే నిలిచాయని, కొత్త పనులు చేపట్టేందుకు గతంలో చైర్మెన్ శ్రద్ధ తీసుకోలేదని వాపోయారు.

చైర్మెన్‌ను పీఠం నుంచి దించడమే ఏకైక లక్ష్యం

చైర్మెన్ పీఠం నుండి కర్ణ అనూష రెడ్డిని దించడమే నందికొండ కౌన్సిలర్ల ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నారు.గతంలోనూ చైర్‌పర్సన్ పాలకవర్గంతో చర్చించకుండా తన సొంత నిర్ణయాలతో ఒంటెద్దు పోకడలకు విసుగెత్తి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కొంతమంది కౌన్సిలర్లు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.చైర్‌పర్సన్‌కు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని అందుకే మూకుమ్మడిగా పాలక పక్షం,ప్రతిపక్ష కౌన్సిలర్లు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

చైర్మెన్ పీఠం ఎవరికి వరించునో..

నందికొండలో అవిశ్వాస తీర్మానం అనంతరం చైర్మెన్ పీఠం ఎవరికి దక్కనుందని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నందికొండ చైర్మెన్ పీఠం జనరల్ మహిళకు కేటాయించడంతో నువ్వా నేనా అనే విధంగా ప్రయత్నాలు సాగుతున్నాయి. నందికొండ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ ,మూడవ అవార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిద్దరిలో ఎవరికి అదృష్టం వరించునో..వేచి చూడాలి. అయితే నందికొండలో రెండు కాలనీలు ఉండటం చైర్మన్ పీఠం పైలాన్ కు దక్కితే వైస్ చైర్మెన్ హిల్ కాలనికి ఇవ్వాల్సి ఉంటుంది.అదేవిధంగా హిల్ కాలానికి చైర్మెన్ పదవి ఇస్తే పైలాన్ కాలనీ కి వైస్ చైర్మెన్ పదవి ఇవ్వాల్సి ఉంటుంది చైర్మెన్ దించిన అనంతరం చర్చలు జరిపి ఎవరికి ఏ పదవి ఇవ్వాలో చర్చించనున్నట్లు తెలుస్తుంది.ఏడాది మాత్రమే సమయం ఉండటంతో నందికొండ మున్సిపాలిటీ ని స్పెషల్ ఆఫీసర్ చేతిలో పెట్టె ఆలోచనలో కౌన్సిలర్లు ఉన్నట్లు తెలుస్తుంది.

150 కోట్లతో నందికొండ అభివృద్ధి : చైర్‌పర్సన్ కర్ణ అనూష రెడ్డి

150కోట్లతో జిల్లాలోనే నందికొండ మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దాం. నందికొండ ఒకప్పుడు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేది. ఇప్పుడు అభివృద్ధికి చిహ్నంగా మారింది. పట్టణ ప్రగతి ద్వారా నందికొండలో మౌలిక వసతులు, పరిశుభ్రత, పచ్చదనం ఏర్పడ్డాయి. ప్రజల జీవన ప్రమాణాలను పెంచుకున్నాం. మిగతా మున్సిపాలిటీతో పోల్చుకుంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే భగత్ ఆధ్వర్యంలో నందికొండను అభివృద్ధి పథంలో నడిపించాం. నందికొండను దాదాపు 150 కోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేపట్టాను. అందులో బుద్ధవనం. పోలీస్ స్టేషన్, మున్సిపాలిటీ, లాంచ్ స్టేషన్, వైకుంఠధామం, అంతర్గత సీసీ రోడ్లు, ధోబి ఘాట్, బస్టాండ్, మున్సిపాలిటీలోని వాహనాలు, కాంప్లెక్స్, మత్స్యకారుల జీవనోపాధి కోసం రిజర్వాయర్లో కోట్లాది చాప పిల్లల విడుదల, సొంతింటి కలను సాకారం చేస్తూ 58,59 జీవో కింద ఇండ్ల పట్టాల పంపిణీ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాం. నందికొండలో జరిగిన పలు అభివృద్ధి పనులు పాలకవర్గం అందరితో చర్చించిన అనంతరం పనులను చేపట్టాం.అవిశ్వాస తీర్మానంలో నెగ్గి తీరుతాననే విశ్వాసం ఉంది.

తెలంగాణ మున్సిపల్ చట్టం మాత్రం ఇలా ..

తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం విప్ ను ఉల్లంఘిస్తే నష్టం కౌన్సిల్ సభ్యులకే అంటున్న న్యాయస్థానం టి.ఎం యాక్ట్ 2019 సెక్షన్ 37 ప్రకారం జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ అనుమతితో 2024 జనవరి 6న నల్గొండ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఇలాంటి సందర్భాల్లో తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 ప్రొవిజన్స్ ద్వారా...గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా ఎన్నికైన సభ్యులకు రూల్ 8 ప్రకారం విప్ జారీ చేసే అవకాశం ఈ చట్టం కల్పించింది. రూల్స్-8 ప్రకారం...విప్ నోటీసులను రాత పూర్వకంగా సభ్యులకు ప్రత్యక్షంగా గానీ, కుటుంబ సభ్యులకు గానీ, అందుబాటులో లేనట్లయితే ఇంటికి గానీ ప్రదర్శిస్తూ అందజేయడం జరుగుతుంది. చట్టసభలలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు పార్టీ మారినట్లయితే విప్ వర్తించదు. కానీ స్థానిక సంస్థల సభ్యులకు ఇటువంటి నియమ నిబంధనలు వర్తించవు. మొత్తానికి మొత్తంగా పార్టీ మారినప్పటికిని పార్టీ విప్ అందరికీ వర్తిస్తుంది. విప్‌కు అనుగుణంగా చేతులెత్తాల్సి ఉంటుంది. లేనట్లయితే వారంలోపే జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ వారి సభ్యత్వం పై వేటు వేస్తారు. వారి పదవులను కోల్పోవాల్సి వస్తుంది.15 రోజుల్లో తిరిగి మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తారు. బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పార్టీ విప్ ను ఉల్లంఘిస్తే నష్టం వారికే అంటున్న మున్సిపల్ చట్టం న్యాయస్థానం

నిఘా నేత్రాల పునరుద్ధీకరణకు ప్రత్యేక చర్యలు

- సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట
- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లాలోని పనిచేయని నిఘానేత్రాల పునరుద్ధీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సీసీ కెమెరాలు పర్యవేక్షించి ఆమె మాట్లాడారు. ప్రజా రక్షణే ధ్యేయంగా అవసరమున్న చోట మరిన్ని కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని కమ్యూనిటీ పోలీసింగ్ నేను సైతం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రక్షాళన చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు అమర్చిన సిసిటివి కెమెరాలు పట్టణంలోని కొంత రోడ్డు నిర్మాణ పనులను జరుగుతున్న కారణంగా కొన్ని పనిచేయడం లేదని అవి ఎన్ని పని చేస్తున్నాయి,ఎన్ని పని చేయడం లేదో ఆడిట్ చేసి రెండు మూడు రోజుల్లో వాటిని పునరుద్ధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, ఇతర మున్సిపాలిటీ ఏరియాలలో ప్రత్యేక ఎక్కువ నిఘా కెమెరాలను అమర్చడానికి మరిన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రధాన రహదారుల కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తుందని అన్నారు. వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని,అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసిటివి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినమని తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాలలో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్క గ్రామాలలో, పట్టణాలలో, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలి తెలిపారు.



ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే డాటా ఎంట్రీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ ద్వారా అభయ హస్తం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఆన్‌లైన్ నమోదు చేసే విధానంపై రిసోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తులో పేర్కొన్న ప్రకారం మాత్రమే వివరాలను ఆన్‌లైన్ నమోదు చేయాలని, నమోదు అనంతరం ప్రివ్యూ చూశాక సబ్మిట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, జిల్లా పంచాయితీ అధికారి సునంద, శిక్షణా రోసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

సెంటిమెంట్‌తో రాజకీయం చేస్తున్న బీజేపీ

- ఎన్నికల వేళ తెరపైకి రామమందిరం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మోతె

సెంటిమెంట్ పేరుతో బీజేపీ రాజకీయం చేసి లబ్ది పొందాలని చూస్తుందని, పార్లమెంట్ ఎన్నికల వేళ అయోధ్యలోని రామమందిరాన్ని తెరపైకి తీసుకొచ్చారని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు విమర్శించారు.శుక్రవారం మోతె కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ కుట్ర చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే అయోధ్యలోని రామ మందిరాన్ని ముందుకు తెచ్చి దేశవ్యాప్తంగా క్యాంపియన్ చేస్తూ ప్రజలను సెంటిమెంట్తో మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఖూని అవుతుంద,ని అతని స్వంత ఎజెండా అమలవుతుందని చెప్పారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే బాష, ఒకే ఆహారం లాంటి విధానాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న బీజేపీని గద్దె దించేందుకు ఇండియా కూటమి ఏర్పడిందని, ఇప్పటికే ఈ కూటమి అనేక సమావేశాలు జరిపి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై చర్చలు జరిపినట్టు తెలిపారు.సాగర్ అయకట్టుకు, ఏఎంఆర్పీ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని కోరారు. రైతుబంధు పథకం నిధులను వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాపాలనలో భాగంగా గ్రామాలకు వస్తున్న అధికారులకు అన్ని పథకాలపై లబ్దిదారులతో దరఖాస్తులు పెట్టించాలని పార్టీ శ్రేణులను కోరారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆపార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండలకమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను,నాయకులు జంపాల స్వరాజ్యం,అండం వెంకటమ్మ తురక నాగమ్మ,చర్లపల్లి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

23న అవిశ్వాసం పై ఓటింగ్

- భువనగిరి మున్సిపాలిటీలో చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లపై అవిశ్వాసం

నవతెలంగాణ-భువనగిరి

మున్సిపాలిటీలో చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 23న ఓటింగ్ నిర్వహించనున్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ ,బీజేపీ కౌన్సిలర్లు అందరూ కలిసి చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లపై అవిశ్వాసం పెట్టారు. ముందుగానే అవిశ్వాసం కోసం సొంత పార్టీ వాళ్లే క్యాంపులు నిర్వహించారు. గతంలో చైర్మెన్ ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్యల పై కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం పత్రాలను కలెక్టర్‌కు అందజేశారు. ఇది అదనుగా భావించిన టీఆర్ఎస్ సొంత పార్టీ వాళ్లు చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు తప్పుకోవాలని, లేకుంటే నగదును ముట్ట చెప్పాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీనికి చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లు ఒప్పుకోకపోవడంతో నేరుగా అవిశ్వాసం పై సంతకాలు చేశారు. అందులో భాగంగా ముందుగా వీరు భువనగిరిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ లోని భీమిలి బీచ్‌కి వెళ్లారు. తర్వాత హైదరాబాదులో క్యాంపు వేశారు. సొంత పార్టీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీ నాయకుల సంతకాలు పెట్టించి మరోసారి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా మూడు రోజులపాటు చర్చలు జరిపి అన్ని పార్టీలను ఒప్పించి చైర్మెన్, వైస్ చైర్మెన్‌ను దింపడానికి ముహూర్తం పెట్టుకున్నారు. అందరూ కలిసి కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఈనెల 23న అవిశ్వాస తీర్మానం ఓటింగ్ ఏర్పాటు చేస్తూ శుక్రవారం మున్సిపల్ కు, కౌన్సిలర్లకు నోటీసులు పంపారు. ఈ సందర్భంగా మరోసారి కౌన్సిలర్లు సంక్రాంతి పండుగ తర్వాత క్యాంపునకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.



పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ- గుండాల

అభయహస్తం కింద పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, ఉచిత వైద్య సహాయం కార్పోరేటు ఆసుపత్రుల స్థాయిలో అందాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ కింద 5 లక్షలను పది లక్షలకు పెంచిందన్నారు. జెడ్పీసీఈఓ సిహెచ్ .కృష్ణారెడ్డి మాట్లాడుతూ అభయహస్తం కింద ఆరు గ్యారెంటీ పథకాలను, దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. రేషన్ కార్డు లేకపోయినా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. .కార్యక్రమంలో తొలుత మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ప్రజాపాలన ముఖ్య ఉద్దేశ్యం,ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు.

కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

మండల కేంద్రంలోని వాసవి గార్డెన్స్‌లో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను ప్రభుత్వ.విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 38మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

జెడ్పీహెచ్ఎస్,పీహెచ్ సీ ల ఆకస్మిక సందర్శన

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.వైద్యాధికారి హైమావతి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి,జిల్లా,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ ఖలీల్, ఎండీ శర్ఫోద్దీన్,పీఏసీఎస్ లింగాల భిక్షం గౌడ్,తహశీల్దార్ జల కుమారి,ఎంపీడీఓ జి శ్రీనివాసులు,ఎంపీఓ జనార్దన్ రెడ్డి సర్పంచ్ లు చిందం వరలక్ష్మి,మలిపెద్ది మాధవి,ఏలూరి రాంరెడ్డి,ఎంపిటిసిలు కేమిడి అనిత,కుంచాల సుశీల,కొర్న నరేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలను తనిఖీ చేసిన డీఈఓ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాలోని నారాయణపురం, చౌటుప్పల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలలను, వెంకబావి, నారాయణపురంలోని తెలంగాణ మోడల్ స్కూల్ , చౌటుప్పల్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, పంతంగిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాల వెంకి బావిలో విద్యార్థుల కనీస సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. అంకగణిత, తార్కిక ప్రక్రియలు ఎలా సాధిస్తున్నారనే విషయాలను విద్యార్థులతో నల్లబల్లపై రాయిస్తూ, క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలోనే సరైన మౌలిక భాష గణిత సామర్థ్యాలు సాధన జరిగినప్పుడే విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే సామర్థ్యాలను సాధించగలుగుతారని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులు, సిలబస్ పూర్తి, విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి ఒక్క విద్యార్థి 10 జీపీఏ సాధించాలని, విద్యార్థులు వచ్చే ప్రతి సబ్జెక్టులో సందేహాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేలా వార్షిక పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా పనిచేయాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు.



పార్టీలకతీతంగా పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- కట్టంగూర్

పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం గార్లబాయిగూడెం, కట్టంగూర్, పామనుగుండ్ల, ఎరసానిగూడెం గ్రామాల్లో ప్రజా పాలన నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్‌లో జరిగిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అభయ హస్తం ఆరు గ్యారెంటీను అమలు చేయడానికే ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, తహసీల్దార్ స్వప్న, మండల నోడల్ అధికారి విజయేందర్రెడ్డి, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, ఏపీఓ కడెం రాంమోహన్, ఏపీఎం చౌగోని వినోద, ప్రజాప్రతినిధులు, అధికారులు చెనగోని సతీష్, మాద యాదగిరి, సిరిగిరెడ్డి వినోద, వడ్డె సైదిరెడ్డి, బోడి సరిత, ఎడ్ల పద్మహరికృష్ణ, సుంకరబోయిన నర్సింహ్మా పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్ పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి సహకరించాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మద్దిరాల



గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిదులు సహకరించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చూడాలన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కన్నా సురంభ వీరన్నగౌడ్, ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ అమీన్‌సింగ్ ,ఎంపీఓ రాజేశ్‌గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏడో రోజు 40,369 దరఖాస్తుల స్వీకరణ

- గ్రామ, మున్సిపల్‌లలో ప్రజల నుండి మంచి స్పందన
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం ఏడవ రోజు ప్రజల నుండి 40,369 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. జిల్లాలోని 33 గ్రామ పంచాయతీలలో 29,753 దరఖాస్తులు అలాగే 13 మున్సిపాలిటీ వార్డులలో 10,616 దరఖాస్తులు మొత్తం 40,369 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు.అన్ని కౌంటర్ల వద్ద పారదర్శకతతో కౌంటర్ ఇన్‌చార్జిలు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రజలకు రసీదులు అందించాలని పేర్కొన్నారు.అదేవిదంగా నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు అన్ని కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అలాగే కేంద్రాలలో నియమించిన సిబ్బంది నిర్దేశించిన సమయం వరకు విధులు నిర్వర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు.

వెల్లంకిలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఎం లక్ష్మయ్య శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేస్తాయని వారు తెలిపారు. యువకులందరూ ఉత్సాహంగా పాల్గొని క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవనగంటి నాగేష్, ఎడ్ల నరేందర్ రెడ్డి, అయిటిపాముల పెద్దులు, కనతాల శశిధర్ రెడ్డి, ఎర్రోళ్ల నరసింహ, తాటిపాముల కిరణ్, గంజి భాస్కర్, ఆవనగంటి ప్రవీణ్, మధు, క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



దళితబంధులో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని ధర్నా

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్‌కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన దళితబంధుపథకంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ తిరుమలగిరి మున్సిపల్ పరిధిలో పాటు మండలపరిధిలోని బండ్లపల్లి,మాలిపురం తొండ, జలాలపురం, వెలిశాల, మామిడాల, తాటిపాముల గ్రామాల నుండి పలువురు లబ్దిదారులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఎంపీడీవో ఉమేష్‌చారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి తిరుమలగిరి మండలాన్ని దళిత బంధు ప్రాజెక్టుగా ప్రకటించి మండలంలో వివిధ గ్రామాల దళితులకు ఆర్థికసహాయం కింద పది లక్షల రూపాయలు కేటాయించారన్నారు.తమకు పది లక్షల రూపాయలు కేటాయించగా కొటేషన్ల పేరుతో దళిత బంధువు మధ్యదారులు తమకు పది లక్షల ఇవ్వాల్సి ఉండగా ఇందుకోసం గ్రామ మండల జిల్లా స్థాయిలో అధికారులతో పర్యవేక్షణ నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేశారని ఆరోపించారు. ఎంపిక చేసిన అనంతరం తాము పెట్టుకునే వివిధ యూనిట్లకు అధికారులు మంజూరు చేయాల్సిందిగా తమ అనుచరుల ద్వారా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వారికి అనుకూలంగా ఉన్న కొటేషన్లను ఇచ్చారని తెలిపారు. కొటేషన్లు ఇచ్చిన తర్వాత తమ అకౌంట్‌లో అందుకు సంబంధించిన డబ్బులు తామే స్వయంగా డ్రా చేసుకోవాలన్న నిబంధన ఉన్నా ఆ నిబంధనలను తుంగలో తొక్కారని ఆరోపించారు. అధికారులు ఏజెంట్లు మధ్య దళారులు కుమ్మక్కై ఒక్కో లబ్దిదారునికి ఒక్కో యూనిట్ కోసం పది లక్షల రూపాయల్లో జీఎస్టీ రూ.10000 పోను మిగతా డబ్బులను రూ.9.90లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా తమను మోసగించారని ఆరోపించారు.ఒక్కొక్కరి నుండి రూ.5లక్షల దాకా తీసుకున్నారన్నారు.ఈవిషయమై గతంలో అధికారులకు, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినా తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించారని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావాల్సిన డబ్బులను ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన దళితబంధు లబ్దిదారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానికంగా ఆ సంఘం మండల సమన్వయ కమిటీ సమావేశం మండల కన్వీనర్ గొరిగే సోములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం విస్మరించిందని అందుకే కార్మికులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారని అసందర్భంగా కాంగ్రెస్



నాయకులు సంఘీ భావంగా సమ్మె శిబిరాలు సందర్శించి మద్దతు ప్రకటించారన్నారు. అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం గురించి నూతన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ గోరిగే సోములు, గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందేల బిక్షం, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లలిత,మంజుల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, గ్రామ పంచాయితీ యూనియన్ మండల కార్యదర్శి నకిరెకంటి రాము, హమాలీ సంఘం మండల అధ్యక్షులు దండిగ అంజయ్య, హమాలీ నాయకులు కంబాలపల్లి రాములు, అంగన్వాడీ నాయకులు సువర్ణ, కంకల నరసింహ పాల్గొన్నారు.

అంతర పంటల పరిశీలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని సింగారెడ్డిపాలెం, మాచారం గ్రామాల్లో సాగు చేస్తున్న పామాయిల్ తోటలను నాబార్డ్ బ్యాంకు డీడీఎం సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ పాములో సాగు చేస్తున్న అంతర పంటలుగా టమాటో, మిర్చి, కంది పంటలను పరిశీలించారు.బిందు సేద్యం పనితీరును తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. సమీకృత వ్యవసాయానికి, స్థిరమైన ఆదాయానికి ఆయిల్‌ఫామ్ తోటలు సహకరిస్తాయని తెలియజేశారు. నమ్మకమైన నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి తద్వారా నాలుగు రకాల వ్యవసాయ అనుబంధ రంగాల ఆదాయం తీసుకోవచ్చన్నారు.మొదటిమూడేండ్ల వరకు అంతరపంటలుగా కూరగాయలు, వేరుశనగ, పత్తి, ఎండుమిరప, బొప్పాయి, అరటి, కోకోవా, మిర్యాలు వంటి తోటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఉద్యానశాఖ అధికారి కన్న జగన్, పతంజలి కంపెనీ జిల్లా మేనేజర్ జె హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, డ్రిప్ కంపెనీ డీసీఓలు నర్సింహ, అనిల్, గణేష్, మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మీనారాయణ,సుధాకర్‌రెడ్డి, రైతులు ముదిరెడ్డివెంకట్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.



ఘనంగా వివేకానంద రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ జిల్లా నాయకులు అలుగుబెల్లి వివేకానందరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి స్థానిక హెూటల్ వివేరాలో జరిగిన సంబరాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై గజమాల, శాలువాతో సత్కరించి, కేక్‌కట్ చేసి అభినందనలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్యా, పట్టణ అధ్యక్షులు భరత్‌గౌడ్, వేముల నరసింహ, నడుంపల్లి నాగరాజు, నరేష్, అశోక్, గడ్డం పశుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బ్యాంక్ చైర్మెన్ చెరుకూరి కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో ఒక్క శాఖతో మొదలుపెట్టి అంచెలంచెలుగా కృషిపట్టుదలతో, ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించి ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 17 బ్రాంచిలను విస్తరించడం వెనక వారి కృషి, పట్టుదల, శ్రమ ఎంతో ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు రుణాలు అందించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నందుకు బ్యాంకు యాజమాన్యాన్ని అభినందించారు.అనంతరం చైర్మెన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ బ్యాంకు రూ.930 కోట్ల లాభాలతో నడుస్తుందని, గృహ,వ్యాపార, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని,ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం



చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి,జిల్లా కోపరేటీవ్ అధికారి నామ శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ లంకెల రమాదేవి నిరంజన్‌రెడ్డి,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కసినిడి జయప్రకాష్, గాదంశెట్టి శ్రీనివాసరావు,వైస్‌చైర్మెన్లు సన్నే ఉదయ ప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వరరావు,సీఈఓ దాసరి వేణుగోపాల్, బ్రాంచి మేనేజర్ వీరవల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ సెమినార్ సావనీర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అక్టోబర్ 1న హైదరాబాదులో రైలు ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగం ప్రజలు అనే అంశంపై హైదరాబాదులో నిర్వహించిన సెమినార్ సందర్భంగా తీసిన సావనీరు ను అడిషనల్ జెసి భాస్కరరావు, నాగారం అంజయ్య బార్ సోసియేషన్ అధ్యక్షులు, మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షులు, చేతుల మీదుగా కలెక్టరేట్లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం విశిష్టత ప్రజల పాత్ర అనే అంశంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు విశ్రాంత ఒరిస్సా హైకోర్టు ప్రధానన్యాయమూర్తి మురళీధరన్ సెమినార్ లో నిర్వహించిన వివిధ అంశాలపై బిట్టాస్, రజిని, దుర్గాప్రసాద్,ల విశ్లేషణ లు ప్రముఖులచే వ్యాసాలను పుస్తకం రూపంలో తీయడం జరిగిందన్నారు. ఈ పుస్తకం ప్రజలకు మేధావులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీపీగుడ్ల స్వామి,మొగుళ్ళ రాజిరెడ్డి, వీరస్వామి,బొడ్డు కిషన్, ఎం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులకు లంచాలు ఇవ్వకండి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణలో ఏ ఒక్కరికి కూడా లంచాలు ఇచ్చి మోసపోవద్దని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు మండల పరిధిలోని అమ్మనబోల్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన "ప్రజాపాలన"లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక రేషన్ కార్డు ఒక పింఛన్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద వారికి లబ్ధి చేకూరుతుందని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించారు అని పేర్కొన్నారు. అమ్మనబోల్ గ్రామాని కచ్చితంగా మండల కేంద్రంగా ఏర్పాటు చేసుకుద్దాం అని చెప్పారు. ఈ రాష్టంలో ఇందిరమ్మ రాజ్యం వస్తే 06 గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తాం అని చెప్పిన వెంటనే., 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్యపధకం ద్వారా10 లక్షలకు పెంపు స్కీమ్‌లను అమలు చేశాం అని పేర్కొన్నారు. ప్రతి ఎడాదిలో 4 నెలలా ఒక్కసారి దరఖాస్తుల స్వీకరణ ప్రభుత్వం చేపడుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని అప్పుల పాలన చేశారని అన్నారు. ప్రతి పేద వారికి లబ్ధి చేకురేలనే ధృఢసంకల్పం తో ప్రభుత్వం ఉందన్నారు.నార్కట్ పల్లి నుంచి అమ్మనుబోలు గ్రామం వరకు డబుల్ రోడ్డును నిర్మణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పద్మ గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ కృషి చేస్తా

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రజా సమస్యలపై పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు అన్నారు.జాజిరెడ్డిగూడెం మండలంలో మురుగునీటి సమస్యతో పంటలు పండక రైతులకు ఇబ్బందులకు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాదర్బార్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి జాజిరెడ్డి కూడాను చెందిన గ్రామస్తులు ఇట్టి సమస్యపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సమస్యను వెంటనే అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామంలో మురికినీరు,డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. దీనిపై గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులుచెవిటి వెంకన్నయాదవ్, ఉపాధ్యక్షులు ధరూర్ యోగానందచార్యులు, మండల అధ్యక్షులు మొరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మ శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహనా సదస్సును జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు సోషల్ మీడియా వలన జరుగుతున్న అనర్థాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు, కెరిర్ గైడెన్స్, పోక్సో యాక్ట్, బాల్యవివాహలపై, సేఫ్ టచ్, అన్‌సేఫ్ టచ్, రుతుక్రమ పరిశుభ్రత, లింగ సమానత్వం, స్కూల్ డ్రాప్ అవుట్ హెల్ప్ లైన్స్ అవగాహన కల్పించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.రవి, జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్, జూలూరి రేవతి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాలెండర్‌ను గ్రామశాఖ అధ్యక్షులు భింగి రమేష్ నేత ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్,సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ నేత, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బల్ల యదేష్ నేత,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం ప్రశాంత్ నేత,కటకం గణేష్ నేత పాల్గొన్నారు.



మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం షాదిఖాన ఫంక్షన్ హాల్ లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిది, జనగామ నియోజకవర్గంలోని పెంబర్తి గ్రామంలో బొజ్జ సంధ్యారెడ్డి నిర్వహించిన, ది మదర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో 100 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి



ఆయన మాట్లాడారు. పాఠశాల కళాశాలలో దుస్తులను కాంట్రాక్టర్లతో కుట్టించకుండా, మహిళలు స్వయంగా మధ్య దళారీ లేకుండా దుస్తుల టైలరింగ్ జరిగేలా చూడాలన్నారు. చామల దృష్టికి తీసుకువస్తూ ప్రభుత్వంతో మాట్లాడాలన్నారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ ఆయన ప్రభుత్వంతో మాట్లాడతానన్నారు. టి పిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ రానున్న రోజులలో మహిళా సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వంతో మాట్లాడి మీకు అన్ని విదలుగా సహాయ సహకారాలు చేపిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బొజ్జ సంధ్యా రెడ్డి, డాక్టర్ కోమలి రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



ప్రజాపాలనకు విశేష స్పందన

- ప్రజల నుండి ఆరు గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ధ్యేయంతో నూతనంగా ఏర్పాటు కాబడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తుందని తెలియజేశారు.సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 46 వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 60 శాతం సద్వినియోగం చేసుకుంటున్నారని అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద 10 లక్షల పరిమితి పెంచడం జరిగిందన్నారు.అర్హులైన మహిళలకు నెలకు 2500 లు ఆర్థిక సహాయము, రూ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేయడం జరుగుతుందని, రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి ఇచ్చేటటువంటి ఆర్థిక సహాయని రూ 15000 లకు పెంచడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, తెలంగాణ ఉద్యమంలో అమరులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, ఉద్యమంలో పాల్గొన్న వారికి గృహ నిర్మాణ ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా గృహజ్యోతి పథకం ద్వారా కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, అర్హులైన దివ్యాంగులకు మరియు ఇతర వివిధ రకాల పించన్ దార్లకు పింఛన్ల మంజూరీ చేయడం జరుగుతుందని అన్నారు.అర్హులైన వారందరూ దరఖాస్తులు నేటి సాయంత్రం 6.00 వరకు వార్డు లలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, వార్డు కౌన్సిలర్ కట్కూరి కార్తీక్ రెడ్డి, మెప్మా అధికారి రమేశ్‌నాయక్, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహదం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని క్రీడలు ఆడడం వలన స్నేహభావం పెంపొందడంతో పాటు శారీరక వికాసానికి ఎంతో దోహద ˆపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా



క్రీడా పోటీల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మారం రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, సురేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు భీమ్ సింగ్ నాయక్, ది ప్లాల్ నాయక్, రాము నాయక్, తులసీరామ్, పంగలాలయ, శ్రీను తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలుపరిచే ఉద్దేశంతో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాంపల్లి మండలంలోని నాంపల్లి, స్వాములవారి లింగోటం, జాన్‌తండా, రేఖ్యాతండా గ్రామాలలో ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. నాంపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచులు కుంభం విజయ, అంగిరేకుల పాండు, సపావట్ కేష్లి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శేషు కుమార్, తహశీల్దార్ జి.దేవాసింగ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, పిఆర్ ఏఈ సతీష్ రెడ్డి, ఏపీఓ ఇర్మియా, వివిధ పార్టీల నాయకులు కుంభం కృష్ణారెడ్డి, పూల వెంకటయ్య, ఎస్కే చాంద్ భాష, పానుగంటి వెంకటయ్య, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



పీహెచ్‌డీ పట్టా సాధించిన దైద వీరయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని నందిపాడుకు చెందిన దైద వీరయ్య ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్శిటీ నుంచి పీహెచ్‌డీ పట్టాను పొందారు. ఆర్ట్స్ కాలేజీలోని తెలుగు డిపార్ట్ మెంట్‌కు చెందిన వీరయ్య. 'డక్కలి కుల విజ్ఞానం-సమగ్ర అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేశారు. తెలుగుశాఖ ఆచార్యులు దాశరథుల నర్సయ్య పర్యవేక్షణలో ఈ పరిశోధన సాగింది. తెలుగుశాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాశీం ఆధ్వర్యంలో తన పరిశోధనా పత్రాన్నిఉస్మానియా వర్సిటీకి సమర్పించారు. వీరయ్య తన స్వగ్రామమైన నందిపాడులో ప్రాథమిక విద్యాభ్యాస్యాన్ని పూర్తి చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌ని మిర్యాలగూడలో పూర్తి చేశారు. నాగార్జున కాలేజీలో డిగ్రీని పూర్తి చేయగా...ఎంఏ తెలుగును ఉస్మానియా వర్శిటీలోని ఆర్ట్స్ కాలేజీలో పూర్తి చేశారు. ఓయూలోని తెలుగు శాఖలో పీహెచ్డీ ప్రవేశం పొంది.. తన పరిశోధనను పూర్తి చేశారు. పీహెచ్డీ పట్టాను సాధించటంపై వీరయ్య తల్లిదండ్రులు నర్సయ్య, చంద్రకళ ఆనందం వ్యక్తం చేశారు. తనకు పీహెచ్డీ పట్టా రావటంపై దైద వీరయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. " వందేళ చరిత్ర గల ఓయూలో పీహెచ్డీ పూర్తి చేయటం గర్వంగా ఉంది. కిందిస్థాయి నుంచి సాగిన నా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ముఖ్యంగా జన్మినిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఎప్పటికి రుణపడి ఉంటాను. సమాజాభివృద్ధిలో ఎల్లప్పుడూ నా వంతు పాత్ర పోషిస్తాను. విద్యార్థుల భవిష్యత్తుకై నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.

ధీర వనిత సావిత్రిబాయి పూలే

నవతెలంగాణ-కట్టంగూర్

ధీర వనిత సావిత్రిబాయి పూలే అని మండల విద్యాశాఖ అధికారి ఎం నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటిపాముల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.తదనంతరం పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం మరియు పాఠశాల మహిళా ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అయిటిపాముల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.బద్రి నారాయణ, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ బాధ్యులు నర్రా సరళ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హనుమకుమారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. రాజశేఖర్ రెడ్డి, డి. కృష్ణ ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి, రాజారెడ్డి, కృష్ణమాచారి పాల్గొన్నారు.

ఆరు వార్డుల్లో వార్డు సభ కార్యక్రమాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజాపాలన కార్యక్రమంలో అభయ హస్తం గ్యారంటీ పథకాల కు వార్డు సభలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఆరు వార్డులలో ప్రజా సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం వార్డ్ నెం 37 నుండి 42 వ వార్డ్ వరకు వార్డ్ సభ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డ్ ఆఫీసర్లు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల గూర్చి ప్రభుత్వం వద్ద నుంచి ఎటువంటి ఫార్మేట్ రాలేదని, వాట్సఅప్ లలో వచ్చే ఫార్మేట్ ను ప్రజలు ఎవరు నమ్మొద్దని స్పష్టం చేశారు. 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజి శ్రీను మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణానికి చెందినటువంటి అంబికా ఫ్యాన్సీ టిఆర్ఎస్ నాయకులు అయినటువంటి గంజి శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఆయన నివాసం నందు శీను చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మారం రవీందర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక ఎంజియూలో శుక్రవారం రోజు నిర్వహించారు భారత ప్రభుత్వ క్రీడలు యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో లో జనవరి 14నుండి 20 వరకు ఎంఎల్ఆర్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి ఉమ్మడి జిల్లా నుంచి అర్హులైన వాలంటీర్లలను శుక్రవారం రోజు ఎంపిక చేశారు. ప్రతిభచూపిన వారికి భాషా పరిజ్ఞానం కమ్యూనికేషన్స్ స్కిల్స్ సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి నలుగురు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యతోపాటు సామాజిక సేవచేసేందుకు చక్కటి వేదిక అన్నారు. ఎంపికైన విద్యార్థులను యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఓ లు కవిత, అపర్ణ, భావన, కృష్ణ, ఎన్ఎస్ఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, పాల్గొన్నారు. ఎంపికైన వాలంటీర్లు పురుషుల విభాగంలో ఈ వెంకటేష్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కాలేజ్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ బి మహేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడ మహిళా విభాగంలో ఏ స్వప్న, టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి నల్గొండ వి నిత్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల దేవరకొండ.

గ్యారెంటీలను పారదర్శకంగా అమలు చేస్తాం

నవతెలంగాణ-కేతేపల్లి



తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా అమలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలంలోని కొండకింది గూడెం, బండ పాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం కేతేపల్లి మండలం కొండకిందిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు .. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్,పీ.ఏ.సి.ఎస్. చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ యువజన అధ్యక్షులు మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి ,సర్పంచ్ గోలి మంజుల , గ్రామ శాఖ అధ్యక్షుడు లగిశెట్టి శేఖర్ అల్లి అంజన్ కుమార్ యాదవ్ కల్లు సుదర్శన్ రెడ్డి దోనాల సాయి రెడ్డి ధర్మారెడ్డి దొంతం జానయ్య కోట్ల సైదులు దొంతం అంజయ్య దొంతం సురేష్ కోట్ల జానకి రాములు మద్ది నాగయ్య వంగూరు శ్యామ్ దొంతం వెంకట్ సాయి కొండ నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కర్ణ బ్రహ్మానందరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను మున్సిపాలిటీ ప్రజలు వినియోగించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధి పైలాన్ కాలనీ 12 వ వార్డులో శుక్రవారం బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన సెంటర్ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల దరఖాస్తుల ప్రక్రియను స్పెషల్ ఆఫీసర్ సందీప్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వార్డు ప్రజల నుండి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలు అధికారులకు సహకరించి అభివృద్ధిలో పలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ ముఖ్య సలహాదారులు శరత్ రెడ్డి,బాలాజీ నాయక్,వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహా



నవతెలంగాణ-గుడిపల్లి

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల ప్రజాపాలనాభయహస్తం దరఖాస్తుల పేదలందరూ సద్వినియోపరుచుకోగలరని పీఏ పల్లి వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహా అన్నారు ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా చూస్తుందని గత ప్రభుత్వాలు చేసినదేమీ లేదని అన్నారు ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు పూర్తి చేసి సంబంధిత జిరాక్సను జత చేసి అధికారులకు అందించాలని అన్నారు శాసనసభ్యులు నేనావత్ బాల నాయక్ మరియు జెడ్పిటిసి శోభారాణి ఎవిరెడ్డి సూచనల మేరకు ప్రతి ఒక్కరు నెలల ఆరవ తారీకు లోపల దరఖాస్తు చేసుకోవాలని ఎవరు కూడా నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అద్దుతాయని అన్నారు గుడిపల్లి మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.

కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-చింతపల్లి



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా శుక్రవారం చింతపల్లి మండలంలోని సాయిరెడ్డి గూడెం,కురుమేడు గొల్లపల్లి, తదితర గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్, ఎంపీడీఓ రాజు మాట్లాడుతూ 6 గ్యారంటీల దరఖాస్తులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, రాజకీయాలకు అతీతంగా , దరఖాస్తుల స్వీకరిస్తున్నామని ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని వారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారు నుండి దరఖాస్తు తీసుకోవాలనివారు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం దివిస్ లేబొరేటరీస్ లిమిటెడ్ వారు డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని గుండ్రంపల్లి సర్పంచ్ ఆర్ పుష్ప నరసింహ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివీస్ కంపెనీ వారు చాలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు. విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

8న కలెక్టరేట్ ఎదుటదీక్ష

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దళిత బంధు పథకాన్ని అమలు చేసి, ఎంపికైన లబ్ధిదారులకు గ్రౌండింగ్‌ను వెంటనే చేయాలని కోరుతూ ఈనెల 8వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట లబ్ధిదారులతో ఒకరోజు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు దళిత బంధు సాధన కమిటీ కన్వీనర్ పాలడుగు నాగార్జున శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులు ప్రొసీడింగ్ కాపీలు, అదేవిధంగా బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులతో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియెట్ కీలకం

నవతెలంగాణ-చండూరు

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకం అని ఇంటర్మీడియట్ నల్గొండ జిల్లా అధికారి దస్రు నాయక్ అన్నారు. స్థానిక డాంబోస్కో కళాశాలలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమైనదని విద్యార్థులు ఈదశను సక్రమంగా దాటితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. స్పోర్ట్స్, గేమ్స్‌లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక చైతన్యం పొందగలరని, ఈ కళాశాలలో మంచి గ్రౌండ్, స్పోర్ట్స్ మెటీరియల్ అందుబాటులో ఉండడం విద్యార్థుల అదృష్టమని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి వారిని శాలువాతో సన్మానం చేశారు .

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఇజ్రాయిల్ దేశంలోని షేటరింగ్ కార్పెంటర్, ఐరన్ బెండింగ్, సెరామిక్‌టైల్, ప్లాస్టరింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్. పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపిన రంగాలలో 3 సంవత్సరాల అనుభవం కలిగి 21 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన పదవ తరగతి అభ్యర్థులు tomcom.resume@gmail.com లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.1,38,900 వరకు వేతనం ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849639539 నెంబర్ ను సంప్రదించలన్నారు.

టినేతన్న యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని చేనేత, పవర్‌లూమ్ కార్మికులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలను పొందే అందుకు టి నేతన్న మొబైల్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చేనేత చౌలి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులు వనమూలికలను సాగు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులు వన మూలికలను సాగు చేస్తే వన మూలికల ఆయుర్వేద వైద్యులు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయుర్వేద వైద్యులు పండిత్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక హౌజింగ్‌బోర్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయుర్వేదంలో నిత్యం వన మూలికలు వాడుతారని, అందులో ప్రధానంగా గుండె జబ్బులు, కిడ్నీ, శ్వాసకోశకు సంబంధించిన వ్యాధులకు నారింజ, వసకొమ్ముల, అశ్వగంధ, శ్వేతనూని వనమూలికలు ప్రధానంగా ఉంటాయని, వీటిని చిన్నసన్నకారు రైతులు సాగు చేస్తే అధిక లాభాలు గడించవచ్చన్నారు. సుమారు వంద ఎకరాల్లో సాగు చేస్తే సంవత్సరానికి సాధారణ పంట కంటే రెండింతలు అందించి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆసక్తిగల రైతులు నెంబర్లు 9505596480, "9981168769 సంప్రదించాలన్నారు.



దరఖాస్తుల స్వీకరణకు నేడే ఆఖరు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారెంటీల అమలు కోసం చేపట్టిన ప్రజాపాలన గడువు ఒక్కరోజుతో ముగియనుంది. కార్యక్రమ విజయవంతం కోరుతూ శుక్రవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి సమీక్ష చేపట్టి మాట్లాడారు. ప్రజా పాలన ఆఖరి రోజు కార్యక్రమం ఎంతో కీలకం అని, ప్రజల స్పందన మేరకు అవసరం అయితే దరఖాస్తుల స్వీకారణకు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆర్డీవో చెన్నయకి సూచించారు. ప్రతిఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించే బాధ్యత అధికారులదేనన్నారు. ప్రతిఒక్కరికి దరఖాస్తు ఫారంలు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, శ్రీనివాస్ శర్మ, జాహీరోద్దీన్, ఎంపిడివో జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న జయవీర్ అభిమాని

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కుందూరు జయవీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మండలంలోని పెద్దగూడెం పంచాయతీ పరిదిలోని చిన్న గూడెం గ్రామానికి చెందిన నడ్డి శివకృష్ణ యాదవ్ శుక్రవారం అన్నవరంలో శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించచారు. ఎన్నికల ప్రచారంలో జయవీర్ వెంటవెళ్లి ప్రచారం నిర్వహించారు. అదేవిదంగా గ్రామ పంచాయతీ పరిధిలో మెజార్టీ సాధించడంలో ఎంతో కృషి చేశారు. ఆ కృషికి తగిన ఫలితం లభించడంతో అన్నవరంలో మొక్కులు తీర్చుకున్నారు.

సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ముందంజ

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ముందుంటుందని జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమరజీవి తొట్ల శంభయ్య ప్రాంగణంలో టీఎస్‌యూటీఎఫ్ శాలిగౌరారం మండల మహాసభను మహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగింది. అనంతరం 2023-24 విద్యా సంవత్సరానికి శాలిగౌరారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా పుణ్యమూర్తి జయసాగర్, ఉపాధ్యక్షులుగా ఎం.దేవయాని, నల్ల చక్రపాణి, ఆర్థిక కార్యదర్శిగా అల్లం శంకర్, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ గా కడేరు రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాగి రాకేష్, పుట్ట రాములు, యశోద, శ్రీనివాసులు, ఆంజనేయులు, శకుంతల, మానస, సృజన, రామకృష్ణా రెడ్డి, సైదులు, యాదగిరి, శ్రీహరి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలోని బాధలపురం గ్రామంలో శుక్రవారం అభయస్తం ఆరు గ్యారంటీల ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి, ఆర్ఐ సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ పంతంగి శోభారాణి సైదులు, ఉప సర్పంచ్ నల్లమేకల వెంకులు, పంచాయతీ కార్యదర్శి శైలజ, వెంకట్ రెడ్డి, అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు, గ్రామ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-దేవరకొండ

పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, నూతన ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కోశాధికారి వట్టెపు శివకుమార్ డిమాండ్ చేశారు. దేవరకొండ మండలంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఆ పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయక్ సిద్దార్థ్, వరికుప్పల ఆంజనేయులు, అనిల్, సైదులు, విజయ్, అరవింద్, మధు, భాను పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి



నవతెలంగాణ-వలిగొండరూరల్

పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కంపల్లి, లింగరాజుపల్లి గ్రామాలలో ఆయన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా పాల్గొని మాట్లాడుతూ పల్లె పల్లెకు వికసిత్ భారత్ కార్యక్రమం చేరువయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందించేందుకు పరిస్థి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ఉమా కృష్ణ, గుడిసె రాజేశ్వరి నర్సింహ, నాయకులు బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, బచ్చు శ్రీనివాస్, మంద నర్సింహ, కణతాల అశోక్ రెడ్డి, బందారపు రాములు, గంధమల్ల బాలయ్య, ఎల్లారెడ్డి, పాల్గొన్నారు.



ఓయు యువనాయకులకు ఘన స్వాగతం

నవతెలంగాణ-నార్కట్ పల్లి

నల్గొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి , మునుగోడు ఎమ్మెల్యేగా కో మటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యేగావేముల వీరేశం .. భారీ మేజర్టీ తో గెలుపొందిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హైదరాబాద్ నుండి నార్కట్ పల్లి మండలం లోని చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగాశ్వరా స్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మండలానికి చేరుకోగా ఏ. పి లింగోటం గ్రామ సర్పంచ్ నూకల శంకర్ చెర్వుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి వారికీ ఘన స్వాగతం పలికారు.



పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ టీఎస్ సంఘం బలంగా పని చేయడం గొప్పవిషయమని చండూర్ మున్సిపల్ కమిషనర్ మనీకరణ్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర క్యాలెండరును ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గురువారావు, మండల శాఖ అధ్యక్షులు ఎడ్ల బిక్షం, మండల ప్రధాన కార్యదర్శి వలీబాష, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వి. నాగరాజు, పిల్లి యాదగిరి, మండల శాఖ గౌరవాధ్యక్షులు భాస్కర్, నరసింహారావు, నరసింహారెడ్డి, ఇన్యశమ్మ, శశిరేఖ, మమత, వాసంతి, పెద్దిరెడ్డి, శ్రీనివాస్, భగవంత రెడ్డి, చౌకీ సింగ్, సోఫియా, అరుణ,భార్గవి, విజయలక్ష్మి, ఫోజియా, సుమలత, నరేందర్, సరిత, నాగశ్రీ, సునీత పాల్గొన్నారు.



సమిష్టి ఫౌండేషన్ బియ్యం వస్తువుల వితరణ

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని గోపాలయపల్లి గ్రామానికి చెందిన మచ్చ గోపాల్ మరణించగా నిరుపేద కుటుంబం బాధను చూడలేక సమిష్టి ఫౌండేషన్ సౌజన్యంతో 25 కేజీల బియ్యం , 14 రకాల నిత్యావసర వస్తువులు కూరగాయలు శుక్రవారం ఆ కుటుంబానికి అందజేశారు. .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చినపాక రమేష్, వార్డు సభ్యులు మచ్చ నరేష్, యువకులు బాతుక నవీన్,తిరుగుడు మహేష్,వేణు, నరేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గౌతమి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్, డైరెక్టర్ సంధ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి మల్లేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ సంఘం యూత్ అధ్యక్షులు జల్లా కుశలవ, మండల అధ్యక్షులు కొంగరి సురేష్, ప్రతినిధులు క్రాంతి, కర్ణాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసహాయం అందజేత

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బోజు చంద్రమౌళిచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన, 1991-92 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు రూ.10,500 లు శుక్రవారం మృతుని భార్యకు అందజేశారు. అనంతరం ఆకుటుంబాన్ని పరామర్శించి అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్తారు మధు,ఆరే నర్సింహులు ,చింతల కుకుటప్పు, కొండల్, శ్రీపాద బ్రహ్మాచారి, సింగం లక్ష్మణ్, లక్కాకుల రాజేశ్వర్, పలుగుల రాజు, పలుగుల రామకృష్ణ, గడీల పాండరి, గోనె జహంగీర్, పలుగుల శ్రీనివాస్, బూడిద జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.